

భోగి పండుగ
శుభాకాంక్షలు
2026



Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 203 | బుధవారం 14 జనవరి 2026 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## ఇరాన్‌లో భగ్గుమన్న ప్రజాగ్రహం...

- నిరసనల్లో 2 వేల మంది మృతి
- రాయిటర్స్‌కు వెల్లడించిన ఇరాన్ ప్రభుత్వ అధికారి
- ఆర్థిక సంక్షోభంతో దేశవ్యాప్తంగా చెలరేగిన ఆందోళనలు
- అల్లర్ల వెనుక విదేశీ శక్తుల హస్తం ఉందని ప్రభుత్వ ఆరోపణ
- దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవల నిలిపివేత

టెహరాన్-సూర్య వాస్తవం

ఇరాన్‌లో గత రెండు వారాలుగా కొనసాగుతున్న ఆందోళనలు తీవ్ర రూపం దాల్చాయి. ఈ నిరసనల్లో భద్రతా సిబ్బందితో సహా దాదాపు 2,000 మంది మరణించినట్లు ఇరాన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన రాయిటర్స్ వార్తా సంస్థకు తెలిపారు. ఇరాన్ ప్రభుత్వం ఇంత పెద్ద సంఖ్యలో మరణాలను అంగీకరించడం ఇదే మొదటిసారి. దేశంలో నెలకొన్న తీవ్ర ఆర్థిక సంక్షోభం, అధిక ద్రవ్యోల్బణం, స్థానిక



కరెన్సీ (రియాల్) విలువ పడిపోవడంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. డిసెంబర్ 28, 2025న టెహ్రాన్‌లోని గ్రాండ్ బజార్‌లో మొదలైన

- మిగతా 2లో..

## పౌరసత్వాన్ని నిర్ధారించే వరకే....

### - ఎస్ఐఆర్‌పై సుప్రీంలో విచారణ సందర్భంగా ఇసి స్పష్టీకరణ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో ఓటర్ల పౌరసత్వాన్ని నిర్ధారించడానికి మాత్రమే ఎన్నికల కమిషన్ పాత్ర పరిమితమైందని, ఇది, ఆటోమేటిక్‌గా వ్యక్తుల తరలింపునకు దారితీయదని, తరలింపునకు సంబంధించిన ప్రక్రియ అంతా చూసేది కేంద్రమేనని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టులో మంగళవారం జరిగిన విచారణలో ఇసి తరపున సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది వాదనలు వినిపించారు. రాజ్యాంగ అసెంబ్లీ చర్చలు,



శర్వానంద సోనోవాల్ తీర్పులను ఉటంకిసూ ది్వేది, ఎన్నికల ప్రక్రియలో

- మిగతా 2లో..

## విజయ్ సినిమా విడుదలను కేంద్రం అడ్డుకుంటోంది...

- ఇది తమిళ సంస్కృతిపై దాడి: రాహుల్ గాంధీ
- విజయ్ సినిమా చుట్టూ రాజకీయ దుమారం
- తమిళనాడు పర్యటనలో రాహుల్ గాంధీ స్పందన
- సీబీఎఫ్‌సీని కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని విమర్శ
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విజయ్ పార్టీకి దగ్గరయ్యే ప్రయత్నమంటున్న విశ్లేషకులు

న్యూఢిల్లీ-సూర్య వాస్తవం

తమిళ స్టార్ నటుడు, రాజకీయ నేత విజయ్ నటించిన 'జన నాయగన్ట సినిమా విడుదలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవాలని చూస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు



రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ చర్యలను ఆయన ఖండిస్తూ, ఇది తమిళ సంస్కృతిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. "జన నాయగన్ విడుదలను అడ్డుకోవాలనే ప్రయత్నం తమిళ సంస్కృతిపై దాడి చేయడమే. మోదీ గారూ, మీరు తమిళ ప్రజల గొంతును ఎప్పటికీ నొక్కలేరు" అని రాహుల్ గాంధీ 'ఎక్స వేదికగా పోస్ట్ చేశారు. విజయ్ రాజకీయ ప్రవేశం తర్వాత వస్తున్న ఈ చివరి సినిమా విడుదలను మద్రాస్ హైకోర్టు నిలిపివేసిన సంగతి

- మిగతా 2లో..

## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...

- సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులతో కలిసి సంబరాల్లో లోకేశ్ సందడి
- ముగ్గుల పోటీలు, విద్యార్థుల క్రీడలను తిలకించిన నేతలు
- గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన చంద్రబాబు, భువనేశ్వరి

చంద్రగిరి- సూర్య వాస్తవం

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారి పల్లెలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులతో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ముందుగా టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. అనంతరం స్థానికంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులతో నిర్వహించిన క్రీడా పోటీలను వీక్షించారు. క్రీడా పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు సీఎం చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. ఈ



వేడుకల్లో భాగస్వాములైన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు. విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు.

- మిగతా 2లో..

## 'మహాశక్తి'ని తక్షణమే అమలు చేయాలి

### - పీసీసీ చీఫ్ వై.ఎస్ షర్మిల

అమరావతి- సూర్య వాస్తవం

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్నా మహాశక్తి పథకం అతిగతి లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. మహాశక్తి పథకాన్ని తక్షణమే అమలు



2లో

## బ్రిక్స్ అధ్యక్ష పదవి స్వీకరించిన భారత్

2లో

## వీధి కుక్కల కరిస్తే... పరిహారం చెల్లించాల్సిందే

2లో

## ఏపీలో 11 జిల్లాలకు కొత్త జేసీలు

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత...

- కేంద్ర ప్రభుత్వంతో కీలక భాగస్వామ్యం
- కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిన నెట్‌ఫ్లిక్స్
- 'నయే భారత్ కీ నయీ పెహచాన్ణ పేరుతో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం
- 8 భారత స్టార్టప్‌ల విజయగాథలపై యానిమేటెడ్ చిత్రాలు
- వివిధ యూనివర్సిటీల విద్యార్థులతో చిత్రాల రూపకల్పన
- ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఈ కార్యక్రమం




అమరావతి - సూర్య వాస్తవం

భారత ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ (పీఎస్ఏ) కార్యాలయం, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ కలిసి ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌తో కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. 'ఆత్మనిర్భర్ భారత్ణ స్ఫూర్తికి అనుగుణంగా '

- మిగతా 2లో..



## మార్షల్ ఆర్ట్స్‌లో మీ విజయం స్ఫూర్తిదాయకం

### - పవన్‌కల్యాణ్‌కు ప్రధాని మోడీ లేఖ

అమరావతి - సూర్య వాస్తవం

జపనీస్ కత్తి సాము కళ " కెంజుట్సులో " అధికారిక ప్రవేశం పొందడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకున్న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను ప్రధాని మోడీ ప్రశంసించారు. ఈ మేరకు మంగళవారం ఒక లేఖ రాశారు. .ఇటు ప్రజా జీవితంలో,

- మిగతా 2లో..

# ఇరాన్‌లో భగ్గుమన్న ప్రజాగ్రహం...

(మొదటిపేజీ తరువాయి)

ఈ నిరసనలు, అనతికాలంలోనే దేశంలోని 31 రాష్ట్రాలకు విస్తరించాయి. ఈ మరణాలకు ఉగ్రవాదులే కారణమని, వారే ప్రజలు, భద్రతా సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారని సదరు అధికారి ఆరోపించారు. అయితే, మృతుల్లో పౌరులు ఎంతమంది, భద్రతా సిబ్బంది ఎంతమంది ఉన్నారనే వివరాలు వెల్లడించలేదు. 1979 ఇస్లామిక్ విప్లవం తర్వాత అధికారంలోకి వచ్చిన మతపరమైన నాయకత్వానికి, గత మూడేళ్లలో ఇదే అతిపెద్ద అంతర్గత సవాలుగా మారింది. ఆర్థిక సమస్యలపై నిరసనలు చట్టబద్ధమే అని చెబుతూనే, ప్రభుత్వం కఠినమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. ఈ అల్లర్ల వెనుక అమెరికా, ఇజ్రాయెల్ హస్తం ఉందని ఇరాన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలను నిలిపివేయడంతో సమాచార వ్యాప్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. భద్రతా బలగాలు, నిరసనకారుల మధ్య ఘర్షణలు, కాల్పుల ఘటనలకు సంబంధించిన వీడియోలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఇరాన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# విజయ్ సినిమా విడుదలను కేంద్రం అడ్డుకుంటోంది...

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. సినిమాలో రాజకీయంగా సున్నితమైన 50కి పైగా సంభాషణలు, మాజీ సీఎం ఎంజీఆర్ ప్రస్తావన, రక్షణ దళాల చిత్రీకరణపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో ఈ వివాదం మొదలైంది. దీంతో చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మంగళవారం నీలగిరి జిల్లా పర్యటనలో ఉన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అధికార డీఎంకేతో పొత్తుల విషయంలో విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో, రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే)కు దగ్గరయ్యే వ్యూహంలో భాగంగానే రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడు పర్యటన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు రాహుల్‌ను 'తలైవా (నాయకుడు)' అంటూ పోస్టర్లు వేయడం డీఎంకేతో సీట్ల పంపకాల చర్చల్లో తమ బలాన్ని చాటుకునే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఈ వివాదంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పందిస్తూ... సీబీఎఫ్‌సీని బీజేపీ ఒక ఆయుధంగా వాడుతోందని విమర్శించారు. అయితే, బీజేపీ నేత తమిళిసై సౌందరరాజన్ దీన్ని ఖండించారు. సీబీఎఫ్‌సీ ఒక స్వతంత్ర సంస్థ అని, ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భావప్రకటనా స్వేచ్ఛను అణిచివేసిందని ఆమె గుర్తుచేశారు

# నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాలు...



(మొదటిపేజీ తరువాయి)

ఈ కార్యక్రమంలో నారా బ్రహ్మణి, తేజస్విని, ఎంపీ శ్రీ భరత్, నారా రోహిత్, నారా, నందమూరి కుటుంబ సభ్యులతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మంత్రి లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ కూడా వివిధ గ్రామీణ క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాడు. తాత చంద్రబాబు చేతులమీదుగా ఓ ప్రైజు కూడా అందుకున్నాడు.

# మార్షల్ ఆర్ట్స్‌లో మీ విజయం స్ఫూర్తిదాయకం

(మొదటిపేజీ తరువాయి)

అటు సినిమా కెరీర్‌లో బిజీగా ఉంటూనే క్రమశిక్షణ, నిజాయితీతో మార్షల్ ఆర్ట్స్ అభ్యసించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. తనకు అభినందన సందేశం పంపిన ప్రధాని మోడీకి డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు.

# 'మహాశక్తి'ని తక్షణమే అమలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాకులతో కాలయాపన చేయడం తప్ప మహిళా సాధికారితపై ఖచ్చితమైన విధానం లేదని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం కావాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని ఒకరు, దీపావళికి.. సంక్రాంతికి ఇస్తామని ఇంకొకరు పేర్కొంటూ ఆడబిడ్డల మనోభావాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. ఆడబిడ్డ నిధి పేరుతో కోటిన్నర మంది రాష్ట్ర మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసింది ఘరానా మోసమని వెల్లడించారు. మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తామంటూ, నెలకు రూ.1.50 లక్షల ఆదాయం వచ్చే మార్గాన్ని చూపుతామంటూ బూటకపు మాటలు చెప్పారన్నారు. సూపర్ సిక్స్‌లో ఆడబిడ్డ నిధి ప్రధాన హామీ అని పేర్కొన్నారు.

# పౌరసత్వాన్ని నిర్ధారించే వరకే....

(మొదటిపేజీ తరువాయి)

పౌరసత్వ తనిఖీలు అంతర్భాగమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి స్వచ్ఛందంగా విదేశీ పౌరసత్వాన్ని తీసుకున్నపుడు మాత్రమే ఆ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందని తెలిపారు. ఒక వ్యక్తిని ఓటర్ల జాబితాలో వుంచాలా లేదా అని నిర్ణయించేందుకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు పరిమితస్థాయిలో విచారణ జరపవచ్చని ద్వివేది తెలిపారు. నిర్దిష్టమైన పరిస్థితులు, కారణాలు వున్నప్పుడు మాత్రమే మరింత వివరణతో కూడిన విచారణ అవసరమవుతుందన్నారు. అనుమానాస్పదమైన రీతిలో పౌరులు కాని వారు ఓటు వేయడానికి అనుమతించడం ద్వారా ఎన్నికల విషయంలో రాజీపడరాదని హెచ్చరించారు. పౌరుడు కాని వ్యక్తికి అవకాశం కల్పించడం కోసం ఎన్నికల ప్రక్రియను వాయిదా వేయడం లేదా సవరించడమో చేయలేమని ద్వివేది పేర్కొన్నారు. పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియ ఏళ్ళు గడుస్తున్న కొద్దీ మరింత కఠినతరంగా మారుతూ వచ్చిందని జస్టిస్ బగ్చి వ్యాఖ్యానించారు. దీనిపై ద్వివేది స్పందిస్తూ రాజ్యాంగ నిర్ణాయక అసెంబ్లీ చర్చల్లో కూడా భారత పౌరసత్వం అంత సులభంగా లభించరాదనే అభిప్రాయం వ్యక్తమైందని అన్నారు. ఎస్ఐఆర్, దాని సముచితమైన భావనలు కూడా ఇందుకు చాలా దగ్గరగా వున్నాయన్నారు. భారతదేశంలో నివాసం, జననం (స్వయంగా లేదా తల్లిదండ్రుల్లో ఎవరైనా) ఈ రెండూ కీలకమైన ప్రామాణికాలని ద్వివేది పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రాజ్యాంగంలో పౌరసత్వం గురించి పేర్కొంటున్న 5వ అధికరణను ప్రస్తావించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సమయం నాటి పరివర్తనా స్వభావాన్ని రాజ్యాంగంలోని 5, 6, 7 అధికరణలు ప్రతిబింబిస్తున్నాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. ఆ సమయంలో, ప్రజలు ఎక్కడ నివసించాలనే విషయమై ఇంకా ఎటూ తేల్చుకోలేకపోయారు. ఆ తర్వాత వచ్చిన 10వ అధికరణ మరింత స్థిరమైన పరిస్థితిని ప్రతిబింబించింది. ఇదొక విచిత్రమైన పరిస్థితి, రాజ్యాంగం రావడానికి ముందునుండే భారత పౌరులుగా వున్నవారు వీరు. కొంతమంది స్వాతంత్ర్యం తర్వాత కూడా ఇక్కడున్నారు, మరికొంతమంది వెళ్లిపోయారు. మళ్లీ భారత పౌరులుగా వుండాలని వెనక్కి వచ్చారని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఎన్నికల కమిషన్ అధికారాల పరిధి, పౌరసత్వం, ఓటు హక్కు ఇలా పలు అంశాలపై అనేక రాజ్యాంగపరమైన ప్రశ్నలు తలెత్తాయి. దీనిపై తదుపరి విచారణను అధికారులు 15వ తేదీకి వాయిదా వేశారు.

# భారత ఆవిష్కరణలకు నెట్‌ఫ్లిక్స్ చేయూత...

(మొదటిపేజీ తరువాయి)

ఇన్‌స్పైరింగ్ ఇన్నోవేటర్స్ – నయే భారత్ కీ నయీ పెహచాన్ల పేరుతో ఒక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని మంగళవారం సంయుక్తంగా ప్రారంభించాయి. కథల ద్వారా నైపుణ్యాలను, స్టార్టప్‌లను ప్రోత్సహించి దేశంలో ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమం కింద, సామాజిక ప్రయోజనం లక్ష్యంగా పనిచేస్తున్న 8 భారతీయ స్టార్టప్‌లను పీఎస్‌ఏ కార్యాలయం ఎంపిక చేసింది. ఈ స్టార్టప్‌ల విజయగాథలను దేశంలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, సత్యజిత్ రే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ సహా 8 ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు యానిమేటెడ్ లఘుచిత్రాలుగా రూపొందించారు. నెట్‌ఫ్లిక్స్ ఫండ్ ఫర్ క్రియేటివ్ ఈక్విటీ సహకారంతో గ్రాఫిటీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టును అమలు చేసింది. ఈ చిత్రాలకు అవసరమైన వాయిస్‌ఓవర్‌లను, నేషనల్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీఖీణజ) భాగస్వామ్యంతో నెట్‌ఫ్లిక్స్ నిర్వహిస్తున్న 'వాయిస్‌బాక్స్ స్కిల్లింగ్ ప్రోగ్రాం అభ్యర్థులు అందించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన 26 మంది విద్యార్థులలో 50 శాతం మహిళలు ఉండగా, పలువురు ద్వితీయ శ్రేణి నగరాల నుంచి రావడం గమనార్హం.

ఈ సందర్భంగా పీఎస్‌ఏ ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ మాట్లాడుతూ.. "సామాజిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంతో పాటు, యువతలో నైపుణ్యాలను పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది" అని వివరించారు. సృజనాత్మకతను సమాజ సేవకు ఎలా ఉపయోగించవచ్చో ఈ కార్యక్రమం తెలియజేస్తోందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, యువ సృజనకారుల కలయికతో భారత ఆవిష్కరణల వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఏపీలో 11 జిల్లాలకు కొత్త జేసీలు

**- కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాకు జేసీగా పి.శ్రీనివాసులు నియామకం**

**- రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బచ్చు స్మరణ్, రాజ్‌కు పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు**

**- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

అమరావతి – సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లోని 11 జిల్లాలకు ప్రభుత్వం కొత్త జాయింట్ కలెక్టర్లను నియమించింది. ఈ జాబితాలో తాజాగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం జిల్లాలు కూడా ఉన్నాయి. గుంటూరు మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న పి. శ్రీనివాసులును మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ చేశారు.

చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గొబ్బిళ్ల విద్యాధరిని విశాఖపట్నం జాయింట్ కలెక్టర్‌గా నియమించగా, అన్నమయ్య జిల్లా జేసీగా ఉన్న ఆదర్శ రాజేంద్రన్‌ను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ప్రభుత్వం బదిలీ చేసింది. సివిల్ సప్లయిస్ డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్న ఆర్. గోవిందరావును బదిలీ చేసి తిరుపతిలోని టుడా వైస్ చైర్మన్‌గా నియమించడంతో పాటు తిరుపతి జాయింట్ కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రకాశం జిల్లా జేసీగా ఉన్న గోపాల్ కృష్ణ రోణంకిని ఆరోగ్యశాఖ జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఖాళీగా ఉన్న పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా వి. సంజన సింహాను ప్రభుత్వం నియమించింది. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్‌గా పనిచేస్తున్న బచ్చు స్మరణ్ రాజ్‌కు కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

# రాష్ట్రానికి రూ.567 కోట్లు గ్రాంటు విడుదల

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి – సూర్య వాస్తవం



రాష్ట్రంలో వైద్యారోగ్యరంగానికి కేంద్రం నుంచి రావాల్సిన రూ.2,600 కోట్లు గ్రాంటును పొందడంలో తాము సఫలీకృతులయ్యామని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇందులో ఆఖరి విడతగా రూ.567.40 కోట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్రం సోమవారం విడుదల చేసిందన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటి వరకు తమిళనాడు, త్రిపుర రాష్ట్రాలే ఈ ఘనతను దక్కించుకున్నాయన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యకేంద్రాలు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్యకేంద్రాలకు అవసరాల మేరకు భవనాల నిర్మాణం, డయాగ్నోస్టిక్ సేవలను మెరుగుపరచడానికి, బ్లాక్ లెవల్ పబ్లిక్ హెల్త్ లేబరిటీల ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించనున్నారు.

# బ్రిక్స్ అధ్యక్ష పదవి స్వీకరించిన భారత్

**- వెబ్‌సైట్, థీమ్, లోగో ఆవిష్కరణ**

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం




బ్రిక్స్ 2026 అధ్యక్ష పదవిని భారత్ మంగళవారం స్వీకరించింది. ఈ సందర్భంగా బ్రిక్స్ అధికారిక వెబ్‌సైట్, థీమ్, లోగోను కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ప్రారంభించారు. బ్రిక్స్‌కు నాయకత్వం వహిస్తున్న భారత్ 'మానవత్వమే ముందు', 'ప్రజా కేంద్రీకృత విధానం'ను అవలంభిస్తుందని ఈ సందర్భంగా జైశంకర్ తెలిపారు. బ్రిక్స్‌కు నాయకత్వం వహిస్తున్న దేశంగా భారత్ ఈ గ్రూపులోని సభ్య దేశాల సామర్థ్యాన్ని, మరింతగా ప్రపంచ సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తుందని జైశంకర్ తెలిపారు. ఈ ఏడాదికి బ్రిక్స్ ప్రారంభమై 20 ఏళ్లు పూర్తవుతాయని మంత్రి తెలిపారు. అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారానికి ఈ గ్రూపు ఒక ముఖ్యమైన వేదికగా అభివృద్ధి చెందిందని చెప్పారు. బ్రిక్స్‌కు భారత్ అధ్యక్షత వహించడం ఇది నాల్గోసారి. చివరిసారిగా 2021లో అధ్యక్ష పదవిని చేపట్టింది. బ్రిక్స్ 2026 లోగోగా కమలం పువ్వును ఎంపిక చేశారు. ఇందులో మధ్య భాగాన్ని 'నమస్తే' భంగిమలో రూపొందించారు.

# వీధి కుక్కల కరిస్తే... పరిహారం చెల్లించాల్సిందే

**- అంత ప్రేమ ఉంటే ఇంటికి తీసుకెళ్లి పెంచుకోవాలని సూచన**

**- రాష్ట్ర ప్రభుత్వాలే పరిహారం చెల్లించాలని హెచ్చరిక**

**- చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకు బాధ్యత వహించాల్సిందే**

న్యూఢిల్లీ–సూర్య వాస్తవం



వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్న పిల్లలు, వృద్ధులపై వీధి కుక్కలు దాడిచేసి గాయపరిస్తే.. వాటికి తిండి పెడుతున్న వారిదే బాధ్యత అని స్పష్టం చేసింది. వీధి కుక్కలపై అంత ప్రేమ ఉంటే వాటిని ఇంటికి తీసుకెళ్లి పెంచుకోవాలని సూచించింది. వీధి కుక్కల విషయంలో తమ ఆదేశాలను పాటించని రాష్ట్ర ప్రభుత్వాలపైనా సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గాయపడ్డ వారికి పరిహారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని స్పష్టం చేసింది. చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకు తాము నిర్దేశించిన పరిహారాన్ని చెల్లించాల్సి ఉంటుందని జస్టిస్ విక్రమ్ నాథ్ హెచ్చరించారు.

## గండి దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు

### - సహాయక కమిషనర్ జై.వెంకటసుబ్బయ్య



**వేంపల్లె - సూర్య వాస్తవం:** శ్రీ వీరాంజనేయ స్వామి గండిక్షేత్రంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రాంతీయ సంయుక్త కమిషనర్ దేవదాయ శాఖ తిరుపతివారి ఆదేశాల మేరకు, శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయం ప్రాంగణంలో రేపటి దినం అనగా 14వ తారీఖున బుధవారం ఉదయం 10 గంటల నుండి మహిళలతో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సహాయక కమిషనర్ జై. వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముగ్గుల పోటీలు,దూకుడు బిల్లా ఆట, లెమన్ అండ్ స్పూన్ ఆటలు నిర్వహించ బడును సదరు పోటీల గెలిచిన వారికి బహుమతి ప్రధానం దేవస్థానం ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు ముఖ్య అర్చకులు వేద పారాయణ దార్, ఆలయ సిబ్బంది న్యాయ నిర్ణయితలు వారి సమక్షమున బహు గురించబడును ముగ్గుల పోటీల యందు పాల్గొన్న మహిళలు విద్యార్థినిలు 14 తారీకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు దేవస్థానం కార్యాలయంలో వారి పేర్లను ఆధారం జతపరిచి నమోదు చేసుకోవలసిందిగా కోరారు. పోటీలో పాల్గొన్న వారికి మొదటి బహుమతి రూ.3 వేలు రెండవ బహుమతి రూ. 2వేలు, మూడో బహుమతి రూ.1000 పాల్గొన్న వారికి బహుమతులు ఇవ్వబడును పోటీలో పాల్గొన్నందరికీ స్వామివారి ప్రసాదం భోజన సదుపాయం కల్పించబడునని తెలియజేశారు.

## ఏపీ ఫైబర్ నెట్ మాజీ చైర్మన్‌ని కలిసిన టీడీపీ యువ నాయకుడు

**వేంపల్లె - సూర్య వాస్తవం:** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సీనియర్ న్యాయవాది, ఏపీ ఫైబర్ నెట్ మాజీ చైర్మన్ జీవిరెడ్డిని మంగళవారం టిడిపి యువ నాయకుడు ఎమ్.వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## అనుమానాస్పద స్థితిలో గండి కొవ్వూరు సర్పంచ్ మృతి



**చక్రాయపేట - సూర్య వాస్తవం :** చక్రాయపేట మండలంలోని కొవ్వూరు గ్రామ సర్పంచ్ మోపురి కిరణ్ కుమార్ రెడ్డి(33) అనుమానాస్పద మృతి చెందినట్లు మృతుని మామ వీరనాగిరెడ్డి వేంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వివరాల్లోకెళితే మంగళవారం వేంపల్లి సొంత ఇంటిలో బాత్రూంలోకి వెళ్లి గుండెపోటుతో ప్రమాదవశాత్తు, జరిగినట్లు అదే విధంగా అనుమానా స్పదంతో మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. మృతి చెందిన కిరణ్ కుమార్ రెడ్డికి భార్య మాధవితో పాటు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పోస్ట్ మాస్టర్ ఆధారంగా వాస్తవాలు తెలియాల్సి ఉంది. కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి, వైకాపా నాయకులు, అభిమానులు, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.

## వెంకటాద్రి స్వామికి శుభాకాంక్షలు తెలిపిన కె.డంకణాచారి

**కదిరి - సూర్య వాస్తవం :** కడప జిల్లా కందిమల్లయ్య పల్లి శ్రీశ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మంగారి మఠం 12వ పీఠాధిపతిగా నియమితులైన వెంకటాద్రి స్వామికి విశ్వబ్రాహ్మణ రాష్ట్ర పరిరక్షణ సమితి అధికార ప్రతినిధి కె.డంకణాచారి శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మంగారిమఠం 12వ పీఠాధిపతిగా ఎంపికైన సందర్భంగా ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం

# 12వ మఠాధిపతిగా శ్రీ వెంకటాద్రి స్వామి

### - నాలుగేళ్ల పోరాటంతో విజయం

**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానం రచించిన శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం కు మంగళవారం సాయంత్రం పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి 12వ మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టారు కందిమల్లాయపల్లె పుర ప్రజలు, కుటుంబ సభ్యులు , భక్తుల, స్థానిక నాయకులు, మధ్య మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ధార్మిక పరిషత్ పంపిన నియామకం పత్రంపై సంతకం చేయించారు. మఠాధిపతిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం భక్తులను ఉద్దేశించి వెంకటాద్రి స్వామి మాట్లాడుతూ పూర్వం మఠాధిపతి మా తండ్రిగారైన వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి 2021 మే నెలలో కరోనా సమయంలో శివైక్యం చెందారు అనంతరం మఠాధిపతి నియామకం కోసం మఠాధిపతి పెద్ద కుమారునిగా నియమం కోసం నేను ముందుకు రాగా మా తమ్ముడు వీరభద్రయ్య స్వామి, మా పినతల్లి మారుతి మహాలచుమ్మ లు వీరునామ పత్రాలు పేరుతో పోటీపడ్డారు మాజీ ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి అప్పటి దేవదాయ శాఖ అధికారుల కృషి చేసిన ఇరువురు వినుకోలేదు. ఎప్పుడూ లేనివిధంగా మఠాధిపతి నియమం కోసం చివరకు హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది నాలుగేళ్ల తర్వాత కోర్టు ధార్మిక పరిషత్తుకు అప్పజెప్పడంతో ధార్మిక పరిషత్తు భక్తుల వినతిని స్వీకరించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కోసం తప్పకుండా ఉండాలని పట్టుబట్టారు ఆయన సహకారంతో ఎంతగానో ఉపయోగపడింది చివ రకు మఠాధిపతి వెంక టాద్రి స్వామిని నియమించాలని ఆదేశాలు ఇవ్వడంతో మఠాధిపతి సమస్య తీరిందన్నారు. బ్రహ్మంగారి భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరి సహకారంతో ముందుకు వెళ్తున్నామన్నారు. వెంకటాద్రి స్వామి జీవిత విషయాలు పూర్వపు మఠాధిపతి వీరబోగ వసంత వెంకటేశ్వర స్వామి చంద్రావతమ్మ దంపతులకు 8 సంతానంలో వెంకటాద్రి స్వామి జేష్ఠ కుమారుడు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.





## రాయచోటికి జరిగిన అన్యాయాన్ని

# పునర్విభజనలో సరిదిద్దుకుందాం!!

- మండిపల్లిని కలిసిన రాయచోటి జిల్లా సాధన జేఏసీ
- జేఏసీ డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా
- జేఏసీకి హామీ ఇచ్చిన మండిపల్లి



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగే సందర్భంలో రాయచోటికి జరిగిన అన్యాయాన్ని పూడ్చుకుందామని రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి జిల్లా సాధన జేఏసీ నాయ కులతో అన్నారు. జేఏసీ నాయకులు మంగళవారం ఉదయం మంత్రి మండిపల్లి క్యాంప్ ఆఫీసులో కలిసి 14 మండలాల కేంద్రంగా ఉన్న రాయచోటిని ప్రత్యేక జిల్లా చేయడానికి కృషి చేయాలని రాయచోటి ప్రత్యేక జిల్లా చిత్రపటం తో కలిపి వినతి పత్రం అందజేశారు.

3 లక్షల 49 వేల జనాభాతో పోలవరం, 6 లక్షల 4వేలతో అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అదేవిధంగా రాయచోటి కేంద్రంగా ఉన్న 14 మండ లాలలో 8 లక్షల పైబడి జనాభా ఉన్న రాయ చోటిని ప్రత్యేకంగా గుర్తించి జిల్లా చేయడానికి కృషి చేయాలని మంత్రిని జేఏసీ నాయకులు కోరారు. దీనికి స్పందించిన మండిపల్లి అన్నమయ్య జిల్లాలోని రైల్వే కోడూరును తిరుపతి తిరుపతిలోనూ రాజంపేటని కడప లోను మదనపల్లి ను ప్రత్యేక జిల్లా చేయడం వలన భౌగోళికంగా రాయచోటి ఏకాకి అయిందని ఈ పరిస్థితుల దృష్ట్యా రాయచోటిని మదనపల్లిలో కలిపే పరిస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్రంలో నియోజక వర్గాల పునర్విభజన జరగబోయే సందర్భంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి రాయచోటి కి జరిగిన అన్యాయాన్ని పూర్తిగా చర్చించి రాయచోటికి రాయచోటికి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందామని జేఏసీ నాయకులతో అన్నారు . జేఏసీ వారు ఇచ్చిన 14 మండలాల రాయచోటి ప్రత్యేక జిల్లా చిత్రపటాన్ని తాను పూర్తిగా పరిశీలించారని ఈ విషయాన్ని కూడా ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్తానని జేఏసీ నాయకులతో ఆయన అన్నారు. మంత్రిని కలిసిన వారిలో అధ్యక్షులు టి.ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్.రామాం జనేయులు జేఏసీ నాయకులు, జీవానందం గిరిబాబు యాదవ్, వీరబల్లి శ్రీనివాసులు రమేష్, చంద్రశేఖర్, మారుతి శంకర్, వల్లం తాతయ్య, శివకుమార్, ఉత్తేజ్ కుమార్, మల్లికార్జున శ్రీనివాసు రాజు, నాగరాజు శ్రీకాంత్, లక్ష్మీనారాయణ, రాయచోటి చెన్న కృష్ణ, నూరుల్లా జనసేన నాయకులు వినయ్ తుల తది తరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక ఆకర్షణ

### - సంతూర్ ఏజెన్సీ ముగ్గుల పోటీలు

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో సంతోర్ ఏజెన్సీ ఆధ్వర్యంలో సోమవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ముగ్గుల పోటీలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. 100 మందికి పైగా మహిళలు పాల్గొని రంగు రంగుల ముగ్గులతో ప్రాంగణాన్ని కళకళలాడించారు. డిస్ట్రిబ్యూటర్ నవీన్ రాయల్, కోలా ప్రవీణ్ కుమార్, ఏరియా మేనేజర్ అక్బర్ బాషా, జే ఎస్ ఓ.భరత్ కుమార్, ఎస్ ఆర్ రామరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మహిళలు తమ సాంప్రదాయ ప్రతిభను ప్రదర్శిస్తూ అందమైన ముగ్గులు వేసి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముగ్గుల పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి - సాయి లాస్య, ద్వితీయ బహుమతి - మహేశ్వరి, తృతీయ బహుమతి - సునీత. ఇలాంటి కార్యక్రమాలు మహిళల ప్రతిభను వెలికితీయడమే కాకుండా సంప్రదాయ కళలకు మరింత ప్రోత్సాహం ఇస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు రాయచోటిలో సంక్రాంతి ఉత్సవాలకు కొత్త ఉత్సాహాన్ని నింపాయి.



## సీజనల్ హాస్టల్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

**అనంతపురం - సూర్య వాస్తవం:** జిల్లాలోని వలస కుటుంబాల పిల్లలు బడిని మాని వేయ కుండా ఉండేందుకు వీలుగా సీజనల్ హాస్టల్ నిర్వహణకు స్వచ్ఛంద సంస్థలు లేదా పొదుపు సంఘాల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త టీ.శైలజ మంగళవారం తెలిపారు. కుందుర్పి మండలం ఎనుములదొడ్డి గ్రామంలో వలస వెళ్ళిన కుటుంబాల పిల్లల కోసం సీజనల్ హాస్టల్ నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. మొత్తం 51 మంది పిల్లలు బడికి దూరం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఆశక్తి గల సంస్థలు, స్వయం సహాయక సంఘాల వారు సొసైటి రిజిస్ట్రేషన్, రెన్యువల్, మూడేళ్ల ఆడిట్ రిపోర్టులు, బ్యాంకు అకౌంటు, పాన్ కార్డుతో ఈ నెల 17వ తేదీలోగా దరఖాస్తు చేయాలని సూచించారు.

## సీపీఆర్ చేసి.. ప్రాణాలు కాపాడి మానవత్వం చాటుకున్న షేక్ సైదా

**అమరావతి - సూర్య వాస్తవం:** టెంట్ హౌస్ కార్మికుడు రోడ్డుపై పడి అపస్మారక స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా సీపీఆర్ చేసి ప్రాణం పోసిన ఘటన చోటు చేసుకుంది. అసలు వివరాల్లోకి వెళితే......ఈనెల 11వ తేదీ ఒంగోలు బాపూజీ కాంప్లెక్స్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఒక్కరోజు నిరాహార దీక్ష శిబిరం ఏర్పాట్లు కోసం టెంట్ ఏర్పాటు చేసేందుకు ఉదయం ఆరున్నర గంటల సమయంలో శ్రీనివాస రావు అనే కార్మికుడు పెండ్యాల్స నిర్మాణం కోసం స్టాండ్ ఎక్కి ఒక్కసారిగా కింద పడిపోవడంతో ఉక్కిరి ,బిక్కిరిఐ గుండె ఆగిపోవడంతో ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడింది అక్కడే ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా వెంటనే ఆయనకు సిపిఆర్ చేసి ఆయన ప్రాణాలను నిలబెట్టారు అనంతరం 108 ని పిలిపించి ఆసుపత్రిలో చేర్పించి అతని ప్రాణాలను కాపాడటం జరిగింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా ఉంది ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

# రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలి

## - నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె - సూర్య వాస్తవం :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ఫ్రీ జోన్‌గా ప్రకటించాలని, రాష్ట్ర ప్రజల ందరికీ సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, పదోన్నతులు, విద్యాసంస్థల్లో ప్రవేశాలు వంటి విషయాలలో స్థానిక, స్థానికేతర కోసం రాష్ట్రాన్ని ఆరు జోన్లుగా విభజించడం జరిగిందన్నారు ఇందులో స్థానికతకు 95శాతం స్థానికేతరకు ఐదు శాతం అన్నారు. జోన్ 1 కింద శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం విశాఖ, అనకాపల్లి జిల్లాలు, జోన్ 2 కింద అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి,కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాలు, జోన్ 3 కింద పశ్చిమగోదావరి ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉన్నాయన్నారు. గుంటూరు,పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు జూన్ 4 కింద, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య,కడప జిల్లాలు జూన్ 5 కింద, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాలు జూన్ 6 కింద ఉన్నాయి. రాజధాని అమరావతి జోన్ 4 పరిధిలోకి వస్తుంది. రాష్ట్ర రాజధానిలో విద్యా వకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. రాజధాని ప్రాంతం రాష్ట్రమంతటికీ సంబంధించింది. కాబట్టి రాష్ట్ర ప్రజలందరికీ సమాన అవకాశాలు వచ్చే విధంగా రాజధాని ఉండే ప్రాంతాన్ని ఫ్రీ జోన్ గా ప్రకటించడం సమంజసం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాదు నగరంలోని రాష్ట్ర సచివాలయాన్ని, అసెంబ్లీని,హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్స్ ను ఫ్రీ జోన్గా ప్రకటించడం జరిగింది . అదే మాదిరి విభజిత ఆంధ్రప్రదేశ్లో రాజధాని అమరావతిలోని రాష్ట్ర సచివాలయం, అసెంబ్లీ,హెడ్ అఫ్ ద డిపార్ట్ మెంట్స్ ను ఫ్రీ జోనుగా ప్రకటించాలని తులసి రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## షటిల్ టోర్నీ విజేతలకు బహుమతులు



**పులివెందుల- సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలో వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా రాజేష్, విజయ్ ( సెటిల్ రాకర్స్) ఆధ్వర్యంలో పులివెందుల మండల స్థాయిలో జరిగిన షటిల్ టోర్నమెంట్ పోటీలు సోమవారం ముగిశాయి. పులివెందుల మండలం నుంచి పలు జట్లు పోటీలలో పాల్గొన్నాయి. మండల స్థాయిలో జరిగిన షటిల్ టోర్నమెంట్ పోటీలో ప్రథమ బహుమతిని మల్లి, భరత్, రెండో బహుమతిని విజయ్, గోపి, మూడో బహుమతిని రాజేష్, ప్రకాష్ నాలుగోవ బహుమతిని క్రాంతి, అలిపీర, ఐదో బహుమతిని రఫీ,అరుణ్ ఆరో బహుమతి హరి, మురళి గెలిచారు. విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వేలూరు శ్రీనివాస్ రెడ్డి టోర్నమెంట్ స్పాన్సర్ కావేటి అంజనప్ప సెటిల్ స్టేడియం ప్రెసిడెంట్ కాజా వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ సెటిల్ కోచ్ దాసు మెదలగు వారు పాల్గొని విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలుజట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## కూటమీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యల పరిష్కారం

### - ప్రజాదర్బార్‌లో బిటెక్ రవి





**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుల నియోజకవర్గ ప్రజల్లో ఒక కొత్త భరోసా కనిపిస్తోంది,సమస్యల పరిష్కారం కోసం నమ్మకంతో ముందుకు వస్తున్నారు.మా గోడు వినే వారు ఉన్నారు అనే నమ్మకం ప్రజల్లో కలిగించడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని బీటెక్ రవి పేర్కొన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూనే, ప్రజాసమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నామన్నారు. మంగళవారం సింహాద్రిపురంలోని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి స్వగృహంలో నిర్వహించిన "ప్రజాదర్బారు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులు స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీచేశారు.. ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీనబంధు ఆశ్రమంలో అన్నదానం



**లింగాల- సూర్య వాస్తవం:** మొదటివర్ధంతి సందర్భంగా దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానము లింగాల మండలం లింగాల గ్రామానికి చెందిన అలవలపాటివిశ్వనాథరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన కుటుంబ సభ్యులు రోశమ్మ, కుమారుడు శివ శంకర్ రెడ్డి, కుమార్తె అమరావతిలు లింగాలలోని దీనబంధు మానసిక వికలాంగుల ఆశ్రమం నందు అన్నదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఆశ్రమంలో లింగాల, పులి వెందులలో కలిపి సుమారు 23 మంది దాకా నిరాశ్రయులు, మానసిక వికలాంగులు ఉన్నారు. ఈ సందర్భంగా అన్నదాతలు మాట్లాడుతూ అనాథలకు వికలాంగులకు అన్నదానం నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని ప్రతి ఒక్కరిలోనూ సేవ భావం అలవర్చుకొని దానధర్మాలు చేయడం ఒక పుణ్యకార్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై విహరించిన శ్రీవారు

**వేంపల్లె - సూర్య వాస్తవం :** భోగి పండుగ పురస్కరించుకొని వేంపల్లెలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలోని గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పూజలు నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం యువజన సంఘం అధ్యక్షులు సబ్బు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ నేతృత్వంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని గరుడ వాహనంపై గజమాలలతో అలంకరించి గరుడోత్సవం నిర్వహించారు.వేంపల్లెలో పట్టణ పురవీధుల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారు గరుడ వాహనంపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు.



### ధూప దీప నైవేద్య కింద

## రూ.10వేలు మంజూరు

### బీటెక్ రవికి అభినందనలు తెలిపిన అర్చకులు



**సింహాద్రిపురం - సూర్య వాస్తవం:** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ధూప దీప నైవేద్యం కింద ఎండోమెంట్ శాఖ నుండి మంజూరైన పదివేల రూపాయల నగదును పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి చేతుల మీదుగా ఆలయ ప్రధాన అర్చకులు హరి ప్రసాద్ శర్మకు అందజేశారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ సింహాద్రిపురంలో గ్రామంలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకుడు హరి ప్రసాద్ శర్మకు ప్రభుత్వం నుండి ధూప దీప నైవేద్యం కింద పదివేలు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం జరిగిందని, అంతేకాకుండా వారి కుటుంబానికి కొంత మేరకు భరోసాగా నిలుస్తుందని, రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పిస్తూ, ఆలయానికి వస్తున్న భక్తులకు అందుబాటులో ఉండి పూజ కైంకర్యాలు నిర్వహించుకోవాలని పలు సూచనలు సూచించారు. అనంతరం ఆలయ అర్చకులు మాట్లాడుతూ ధూప దీప నైవేద్యం కింద బీటెక్ రవి చొరవతో మంజూరు కావడం సంతోషాన్ని కలిగిస్తోందని బీటెక్ రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీ వెంకటేశ్వర స్వామి మంత్రోచ్చారణతో దీవెనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వర రెడ్డి, జయరామిరెడ్డి, ఉసేన్ పీరా, ఓబుల రెడ్డి, మీసేవ లక్ష్మీనారాయ రెడ్డి, జంగం పల్లి అర్చకులు పవన్, కుమార్, పోరుమామిళ్ల అర్చకులు రాధాకృష్ణా రావ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అగ్ని మంటల్లో దగ్ధమైన కారు



**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లెలోని క్రిష్టియన్ కాలనీలో పార్కింగ్ చేసిన మారుతి 800 కారు ప్రమాదవశాత్తు అగ్ని మంటల్లో దగ్ధమైంది. స్థానిక క్రిష్టియన్ కాలనీకి చెందిన నాగేంద్రకు చెందిన కారు పార్కింగ్ చేసి ఉండడం జరిగింది. మంగళవారం వైర్లు షార్టేజ్ వలన పార్కింగ్ చేసిన కారులో నుండి మంటలు రావడం జరిగింది. దీంతో ఘటనను చూసిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడం జరిగింది. అయితే ఫైర్ వాహనం అందుబాటులో లేక పోవడంతో స్థానికులే కలిసి కారులో చెలరేగిన మంటలను నీటితో ఆర్పి వేశారు. అగ్ని మంటల్లో కారు పూర్తిగా కాలి పోవడంతో దాదాపు రూ 70 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు నాగేంద్ర తెలిపారు. కారుకు సంబంధించిన రికార్డులు కూడ కారులోనే ఉండడంతో రికార్డులు పూర్తిగా కాలి పోయినట్లు చెప్పారు.



## మచ్చా అంకన్న నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు





**వేముల - సూర్య వాస్తవం :** వేముల మండలం కొండ్రెడ్డి పల్లి గ్రామానికి చెందిన మచ్చా అంకన్న (55 సంవత్సరాలు) మంగళవారం హఠాన్మరణం చెందడం తో ఆయన భార్య నారాయణమ్మ, కుమారులు అశోక్ కుమార్, అనీల్ కుమార్, కుమార్తె అనురాధ, అల్లుడు శివశంకర్ లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ తో కలిసి మృతుని గ్రామం లోని వారి నివాసం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్ వి ప్రసాద్ నేత్రాలయానికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలు దానం చేస్తే అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇచ్చే బృహత్కార్యానికి ప్రతి కుటుంబం ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహనా కలిగి 9966509364 కి సంప్రదిస్తే మరణం తరువాత కూడా మళ్ళీ ఈ ప్రపంచాన్ని చూడాలని కుటుంబ సభ్యులు తలిస్తే నేత్రదానం ద్వారా మాత్రమే అది సాధ్యం అవుతుంది.కావున నేత్రదానం అనే ఈ పుణ్యకార్యక్రమం తోనే అంధరహిత సమాజం సాధ్యం అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## బీసీ భవన నిర్మాణం కోసం కలెక్టర్‌కు వినతి

### - వినతి పత్రం అందించిన బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై. నాగేశ్వరరావు, డీసీఎంస్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**డోన్ -సూర్య వాస్తవం:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ నాయకులు వై.నాగేశ్వరరావు యాదవ్ రాంబాబు గౌరీదేవి ప్రసాద్ పృధ్వి పిజి వెంకటేష్ బాలచంద్రుడు, గోవిందు నాయుడు ఉప్పర శివన్న, విష్ణు రాజేష్ మొదలైన నాయకులు మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్‌ని కలిసి బీసీల సమస్యపై, డిమాండ్స్ పై కలెక్టర్‌తో చర్చించడం జరిగింది. బీసీల సమస్యలను పరిష్కరించుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, తన పరిధిలో లేని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి జిల్లాకు బీసీ భవన నిర్మాణం చేపట్టుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని త్వరలోనే బీసీ భవనం నిర్మాణము చేపడతామని హామీ ఇచ్చారు. డోన్ నియోజకవర్గంలోని వాల్మీకి గుహలను అభివృద్ధి చేయాలని, జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలో ఉన్న సమస్యలను ఇబ్బందులను తెలియజేసి వాటి పరిష్కారానికి సహాయ సహకారాలు అందించాలని, అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ తెలిపారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలియజేశారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**వేంపల్లె – సూర్య వాస్తవం :** స్థానిక పట్టణంలో రీజినల్ జాయింట్ కమీషనర్ దేవాదాయ శాఖ వారి ఆదేశముల మేరకు మంగళవారం సంక్రాంతి సంబరాలు నిర్వహణలో భాగంగా శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి అనుసంధానంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఆవరణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, దేవత మూర్తుల వేషధారణ, ముగ్గుల పోటీలు, లెమన్స్ స్పూన్ ఆటలు పోటీలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ కె.సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మాట్లాడుతూ,డు.డు బసవన్న మొదటి బహుమతిలో పాల్గొన్నవారు విష్ణు, మనోజ్, యశ్వంత్, ఇమ్రాన్, మరియు అఫ్జల్. దేవతామూర్తుల వేషధారణ బహుమతి. 3500 పాల్గొన్నవారు రెడ్డి సాయి, దేవిక, రోహిత్ మరియు మోక్షితానంద. ముగ్గుల పోటీలు మొదటి బహుమతి 3000 వి నందిని రెండవ బహుమతి 2000 వేదస్రావ్య, మూడో బహుమతి వెయ్యి రూపాయలు మల్లీశ్వరి. లెమన్ స్పూన్ ఆట పాల్గొన్నవారు రూ.1500 దీక్షిత, రెండవ బహుమతి 1000 జస్వంత్, మూడవ బహుమతి రు. 500 తనుశ్రీ. సదరు పోటీలు యందు గెలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. ఆలయ ఈఓ కె. సుభాష్, దేవస్థాన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పివి.రమణ, పాలకమండలి సభ్యులు, స్థానిక తలిశెట్టి జిల్లా ప్రజా పరిషత్ (బాలుర, బాలికల) పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వారి ఉపాధ్యాయ బృందం, దేవస్థానం ప్రధాన అర్చకులు హరిప్రవీణ్, ఆలయ సిబ్బంది, స్థానిక పట్టణంలోని గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### గంజాయి విక్రయాలు
## చేస్తే కఠిన చర్యలు తప్పవు
### - డీఎస్పీ మురళి నాయక్, సీఐ నరసింహులు



**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లి మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపినా లేదా గంజాయి వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని వేంపల్లి సీఐ నరసింహులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ఆధ్వర్యంలో సీఐ నరసింహులు స్టేషన్ సిబ్బంది గంజాయి విక్రయాలు జరుపుతున్న, గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వేంపల్లి పట్టణంలో నడిపిస్తూ ఊరేగించారు. మరోసారి గంజాయి విక్రయాలకు పాల్పడినా, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చూస్తూ ఊరుకునేది లేదంటూ హెచ్చ రించారు. రాయచోటి నుండి వేంపల్లి పట్టణానికి గంజాయి తీసుకుని వచ్చి విక్రయిస్తున్న బాబా ఫక్రుద్దీన్, షేక్ ఆదిల్, ఖానాల గణేష్ రెడ్డి అనే ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 1.05 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. మరోసారి గంజాయి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వారిని వేంపల్లి పట్టణంలో నడిపిస్తూ ఊరేగించారు. ఎవరైనా సరే చట్టానికి లోబడి నడుచుకోవాలని చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ ఘాటుగా హెచ్చరించారు. గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాల విక్రయ లేదా వినియోగ సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని పోలీసులు సూచించారు.

## 18న ఖమ్మంలో జరుగు శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**గుత్తి – సూర్య వాస్తవం :** గుత్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ, మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు అధ్యక్షతన ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, సిపిఐ జిల్లా నాయకులు రమేష్, సిపిఐ మండల కార్యదర్శి రాందాస్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి పిపిపి(పబ్లిక్,ప్రయివేట్, పార్ట్నర్) పేరుతో పెట్టుబడు వ్యక్తుల పెత్తనం పెరగడానికి పూనుకున్నది. అందుకు నిరసనగా ఈనెల 14వ తారీఖున అనగా నేడు భోగిమంటల్లో జీవో నెంబర్ 590,847లను దగ్ధం చేయాలని జిల్లా పార్టీ పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా ఈ నెల18వ తారీఖున ఖమ్మంలో జరుగు శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని అందులో భాగంగా గుంతకల్ నియోజకవర్గం నుండి 200 మంది, అనంతపురం జిల్లా నుండి 2000 మందితో సిపిఐ ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రైన్‌లలో బయలు దేరడం జరుగుతుంది. ఈ నెల18వ తారీ ఖున ఖమ్మంలో 2 గంటలకు లక్ష లాది మందితో ర్యాలీ అనంతరం 3 గంటలకు బహిరంగ సభ నిర్వహించుకోవడం జరగబోతుంది.

ఈ కార్యక్రమానికి జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా,జాతీయ కార్య దర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్,జాతీయ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ అందరు కూడా పాల్గొనాలని నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు మహ మద, నజీర్, మండల సహా కార్య దర్శిలు వెంకట్ రాముడు, నరసింహస్వామి, నాయకులు భాష,దాని యల్, రామకృష్ణ, వెంకటేశు, లాలెప్ప మొదలగు వారు పాల్గొన్నారు.




### సమిష్టి కృషితో
# పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు

**-పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్**
**-పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రెడ్డయ్య**




**రాయచోటి – సూర్య వాస్తవం :** ఆనాటి నుండి ఈనాటి వరకు రాయచోటి నియోజకవర్గం అన్యాయం జరుగుతునే ఉందని ఏపీ పిసిసి జనరల్ సెక్రెటరీ షేక్ అల్లాబకష్ అన్నారు. రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని కాంగ్రెస్, ముస్లిం మరియు ప్రజా సంఘాలు రాయచోటి పట్టణంలో దీక్షలు చేపట్టి నేటికీ 7వ రోజు ఈ దీక్షలకు మద్దతు తెలిపేందుకు వచ్చిన ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షులు అస్సలాం, సురేష్ మరియు సభ్యులకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాయచోటికి మంజూరైన రైల్వే లైన్, సైనిక్ స్కూల్ మెడికల్ కాలేజ్ ఇప్పుడు జిల్లా కేంద్రం.. ఇలా వచ్చింది అలా వెళ్ళిపోయింద న్నారు. ఇలా ఒక్కొక్కటి వరుసగా ఒక్కొక్క నాయకుడు దోచుకుని వెళ్ళి పోతున్నాడు. రాయచోటికి మంజూరైన సంస్థలను ఆపే శక్తి ప్రభుత్వానికి ఉంది. లేదా ప్రధాన ప్రతిపక్షానికి ఉంది. రాయచోటి అభివృద్ధిని అందరూ దోచుకుని పోతుంటే ఆపే నాధుడే కరువయ్యాడు. కనురెప్ప కాటిస్తే కాపెవరు కంటికి! అంటూ ఆయన శ్రీ శ్రీ సాహిత్యాన్ని అందించారు. కొంతమంది స్వార్థ రాజకీయా ల కోసం రాయచోటి నియోజక వర్గ ప్రజల ఆత్మ గౌర వాన్ని, అభివృద్ధిని బంగాళాఖాతంలో నిమజ్జనం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఈ దీక్షలకు కార్మిక, కర్షక, శ్రామిక, విద్యార్థి, వ్యాపార, ఉద్యోగుల సంఘాలన్నీ మద్దతు తెలిపి ప్రత్యేక జిల్లా కోసం పోరాడుదాం రండి. సమిష్టి కృషితో పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు అని చెప్పారు. అనంతరం దీక్షా శిబిరానికి విచ్చేసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించి న రాష్ట్ర పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి రెడ్డయ్య మాట్లాడుతూ రాయచోటి జిల్లా కేంద్రం ఇతర ప్రాంతానికి తరలి వెళ్లడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. ఎన్నికల సమయంలో రాయచోటికి వచ్చిన చంద్రబాబు వేల మంది ప్రజల ముందు రాయచోటి జిల్లా



కేంద్రంగానే కొనసాగుతుంది. ఎక్కడికి వెళ్ళదని చెప్పి మాటమరిచా రని నియోజకవర్గ ప్రజల మనోభావాలను దెబ్బతిన్న విష యాన్ని ముఖ్యమంత్రి గుర్తించి అన్నిమౌళి కవసతులు ఉన్న 14 మండలాలు కలిపి ఒక ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికిడిమాండ్ చేశారు. ఎలక్ట్రికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అస్లాం, సురేష్ ల ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి షాజహాన్, ఆఫీస్, రెడ్డి గణేష్, ఆప్తాబ్, ఓబుల్ రెడ్డి, నాదర్ బేగ్, రెడ్డయ్య గాలి రాజా, ఫకరుద్దీన్, శివకుమార్, అంజిబాబు లుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కావడంతో చుట్టు పక్కల ఉన్న మండలాల కార్మికులు, శ్రామికులు, కర్షకులు హర్షం వ్యక్తం చేసి ఎంతోమంది పేదలు కేంద్రానికి వచ్చి ఆనందంగా పనులు చేసుకుని బ్రతుకుతుంటే.. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకుల ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని జిల్లా వేరే ప్రాంతానికి తరలించి పేద కార్మికుల పొట్టలు కొట్టిన ప్రభుత్వం నిర్ణయం మార్చుకొని జిల్లా కేంద్రంగా రాయచోటిలో కొనసాగించాలి. లేనిపక్షంలో 14 మండలాలతో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ఈ ప్రభుత్వానికి వారు డిమాండ్ చేస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సుర్ అలీ ఖాన్, కార్యదర్శులు సెక్రటరీ అమీర్, ఖాదర్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, శ్రేణులు పాల్గొన్నారు.



### అధిక ఛార్జీలు వసూలు చేసే
# ప్రైవేట్ బస్సులపై 13 కేసులు నమోదు

**- ప్రయాణికులకు బస్సు ఛార్జీలు అందుబాటులో ఉండాలి**
**- జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్**




**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేట్ బస్సుల అధిక ఛార్జీలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే అటువంటి పలు బస్సులపై 13 కేసులు నమోదు చేశామని, జిల్లా రవాణా శాఖ అధికారి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిన నేపథ్యంలో, ప్రైవేట్ బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయకుండా నియంత్రించేందుకు ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ కఠిన చర్యలు చేపట్టిందని తెలిపారు. గత ఐదు రోజులుగా ఆర్టిజిఎస్ పర్యవేక్షణతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ధరల పర్యవేక్షణ బృందాల ద్వారా అన్ని ఆన్‌లైన్ బుకింగ్ ప్లాట్‌ఫార్ములు (అభి బస్, రెడ్ బస్ తదితర యాప్‌లు) లోని బస్సు ఛార్జీలను నిరంతరం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన వెంటనే సంబంధిత ప్రైవేట్ బస్సు యజమానులతో అధికారులు సమన్వయం చేసి, ఛార్జీలను తక్షణమే తగ్గించి నియంత్రించే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్టీసీ నిర్దేశించిన ఛార్జీలపై గరిష్టంగా 50 శాతం మాత్రమే అదనంగా వసూలు చేయాలని స్పష్టం చేస్తూ, దానికంటే ఎక్కువ ధరకు టికెట్లు విక్రయిస్తే సంబంధిత బస్సు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటు న్నామని పేర్కొన్నారు. ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 24ఐ7 హెల్ప్‌లైన్ నెంబర్ – 92816 07001 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు ఛార్జీలు లేదా ఇతర సమస్యలపై ఫిర్యాదులు అందిన వెంటనే అధికారులు స్పందించి తక్షణ పరిష్కారం అందిస్తారని చెప్పారు. ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌ను ప్రతి ప్రైవేట్ బస్సులో తప్పనిసరిగా స్పష్టంగా ప్రదర్శించాలని



బస్సు యజమానులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అదే విధంగా మోటార్ వాహన తనిఖీ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ, అధిక ఛార్జీలు వసూలు చేస్తున్న ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నట్లు తెలిపారు. గత ఐదు రోజులగా జరుగుతున్న ఈ తనిఖీలలో అధిక ఛార్జీలు వసూలు చేసిన (13) బస్సులపై కేసులు నమోదు చేసి రూ.130000 జరిమానా విధించామని, అలాగే పన్ను, పర్మిట్ వంటి ఇతర నిబంధనలు ఉల్లంఘించిన 2 బస్సుల పై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ ప్రత్యేక తనిఖీలు, పర్యవేక్షణ ప్రక్రియ జనవరి 18 వరకు కొనసాగుతాయని, పండుగ అనంతరం తిరుగు ప్రయాణాల సమయంలో కూడా ఇదే విధమైన కట్టుదిట్టమైన చర్యలు కొనసాగు తాయని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, భద్రతతో కూడిన ప్రయాణం అందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పండుగ కాలంలో ప్రయాణికుల శ్రేయస్సు కోసం అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా రవాణా శాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

# సంతోషంగా, సురక్షితంగా సంక్రాంతి జరుపుకోవాలి

## - కనేకల్ ఎస్ఐ నాగ మధు




**కనేకల్ - సూర్య వాస్తవం:** సంక్రాంతి పండుగను పుంస్కరించుకొని ఆనందోత్సహాలతో, శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని కనేకల్ మండల ఎస్ఐ నాగమధు తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, నేర నివారణ చర్యలపై ప్రత్యక్ష దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు నైలాన్ లేదా చైనా మంజు వంటి ప్రమాదకర దారాలను వినియోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇండ్లముందు రా మహిళలు ముగ్గులు వేసే సమయంలో ద్విచక్ర వాహనదారులు సౌండ్ చేసుకుంటూ అసౌకర్యం కలిగించిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడి పందాలు, జూదము వంటి ఆ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగకు ఊర్లకు వెళ్లే వాళ్ళు జాగ్రత్తగా ఉండాలని తప్పకుండా కెమెరాలును ఏర్పాటు చేసుకోవాలని విలువైన వస్తువులను ఇంట్లో పెట్టుకోవద్దని కోరారు. ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100/112 కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే పండుగను సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. పోలీసు వారి నిబ ంధనలను పాటించాలని, పోలీసువారికి సహ కరించాలని కనేకల్ ఎస్ఐ నాగమధు కోరుతూ కనేకల్ మండల ప్రజలకు కనేకల్ పోలీస్ స్టేషన్ తరపున ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెల్మెట్లు ధరించండి.. ప్రాణాలను కాపాడుకోండి

## - సీఐ కృష్ణంరాజు నాయక్




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** హెల్మెట్ ధరించడంతో యాక్సిడెంట్లో ప్రాణాలు నుండి బయటపడవచ్చు అని లక్కిరెడ్డిపల్లె సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మర్రిచెట్టు వద్ద నుండి లక్కిరెడ్డిపల్లె ఎస్సై శోభతో కలిసి పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు లక్కిరెడ్డిపల్లె మూడు రోడ్ల కూడలి వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించి, వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ పురస్కరించుకుని పట్టణాల నుండి గ్రామాలకు వచ్చే ద్విచక్ర వాహనదారులు వారి ప్రయాణాలలో తప్పక హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. హెల్మెట్ ధరించడంతో చిన్నచిన్న ప్రమాదాలే కాకుండా పెద్ద ప్రమాదాల నుండి కూడా బయటపడవచ్చునని అన్నారు. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్ లేని ప్రయాణం సురక్షితం కాదని, హెల్మెట్ లేనిపక్షంలో తప్పక అపరాధ రుసుము కట్టాల్సి ఉంటుందన్నారు. కావున ప్రతి వాహనదారుడు వారి రోజు వారి ప్రయాణంలో హెల్మెట్ వాడకం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బాలరాజు, గంగాధర్, ఫయాజ్, ఫిరోజ్, ద్విచక్ర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కాంతులు నింపాలి

## - అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలు కలగాలి

## - సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బిటెక్ రవి



**పులివెందుల- సూర్య వాస్తవం:** అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో జీవించాలని ఆయురారోగ్యాలు కలగాలని, సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కాంతులు నింపాలి, అధికారులకు ప్రజాప్రతినిధులకు శ్రేయోభిలాషులకు అభిమానులకు ప్రతి ఒక్కరికి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు టిడిపి పులివెందుల ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ చెరుకులోని తీయదనం, పాలలోని తెల్లదనం, గాలిపటం లోని రంగుల అందం, మీ జీవితాలలో సంక్రాంతి పండుగ ఆనందం నింపాలని, భోగి భాగ్యాలతో, సంక్రాంతి సిరిసంపదలతో, కనుమ కనువిందుగా, మామిడి తోరణాలతో, ముత్యాల ముగ్గులతో పసుపు కుంకుమలతో పచ్చ తోరణం తో కలకలలాడే వాకిళ్ళతో మీ ఇల్లు ఆనంద నిలయం సుఖశాంతులతో పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ భోగి కనుమ సంక్రాంతి శుభాకాంక్షలు బిటెక్ రవి తెలిపారు.

# ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి



**పులివెందుల- సూర్య వాస్తవం:** సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో నూతన కాంతులు, సంతోషాలను నింపాలని , భోగి భోగభాగ్యాలను, సంక్రాంతి సుఖసంతోషాలను, కనుమ కమ్మని కనువిందులను అందించాలని ఆకాంక్షస్తూ తెలుగు సంస్కృతి సంప్రదాయాల సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో చేసుకోవాలని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అని.. ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మకర సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం నింపాలని కోరుకున్నారు. ధనిక, పేద తారతమ్యాలు లేకుండా.. అన్ని వర్గాల ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# సంబరాల సంక్రాంతి అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలి

## - ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



**పులివెందుల- సూర్య వాస్తవం:** సంబరాల సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, భోగ భాగ్యాలిచ్చే భోగి, సరదాలిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ కొత్త సంవత్సరంలో వెలుగులు నింపాలని తెలుగు వారందరికీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదనాన్ని లోకమంతా చాటుతూ మన సాంప్రదాయాన్ని విశ్వమంతా తెలుపుతూ సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఆనందాన్నిచ్చే సంక్రాంతి పండుగ అని, పాడిపంటలతో పచ్చని పైరులతో సస్యశ్యామలం కావాలని ప్రతి రైతు ఇంట సంతోషాలు వెల్లి విరియాలని, ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరికీ భోగభాగ్యాలను ఇచ్చే భోగి, సరదాలు తెచ్చే సంక్రాంతి, ఇప్పటినుండి కొత్తగా, సరికొత్తగా మరింత ఆనందాన్ని పంచాలని కోరుకుంటూ ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రజలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు.

# తెలుగు ప్రజలందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

## - పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల- సూర్య వాస్తవం:** భోగి, సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకొని పులివెందుల మున్సిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి ఇంట్లో సిరులు పొంగిపొరలాలని, సంక్రాంతి పండుగ అందరి జీవితాలను మేలి మలుపు తిప్పాలని, పదిమందికి సాయపడుతూ జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## - హెచ్చరించిన సీఐ టి.నరసింహులు



**వేంపల్లె - సూర్య వాస్తవం :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ టి.నరసింహులు హెచ్చరించారు. సీఐ నరసింహులు మాట్లాడుతూ ఎవరైనా సంక్రాంతి పండుగ నేపథ్యంలో సంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. కోడి పందాలు, పేకాట, గోలీలాట ఇతర జూద క్రీడలు నిర్వహించిన, ప్రోత్సహించిన, సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. మండలంలో ఎక్కడైన ఎవరైనా అక్రమంగా కోడిపందాలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ కోరారు. సంక్రాతి పండుగను కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా జరుపుకోవాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు తిరుపాల్ నాయక్, రంగారావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు

**పుత్తూరు- సూర్య వాస్తవం :** ఐసిడిఎస్ పుత్తూరు ప్రాజెక్ట్ అంగన్వాడీ కేంద్రాలలో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ పిల్లలకు తల్లిదండ్రుల చేతుల మీదుగా భోగి పండ్లను పోసి వాళ్ళ ఆయురారోగ్యాలు బాగుగా ఉండాలని కోరుతూ సంబరాలను జరపడమైంది. రజక కాలనీ, గేట్ పుత్తూరు, బలిజ స్ట్రీట్ అంగన్వాడీ కేంద్రాలలో యందు పుత్తూరు ఐసిడిఎస్ సూపెర్వైజర్ డి.శ్రీదేవి, అంగన్వాడీ టీచర్లు సుగుణ, కవిత, ఈశ్వరమ్మ, సహాయకులు, పిల్లలు తల్లితండ్రులు సంబరాలులో పాల్గొన్నారు.

# పండుగలకు గ్రామాలకు వచ్చేవారు జాగ్రత్తగా రావాలి

## - దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు



**పులివెందుల- సూర్య వాస్తవం:** పండుగలకు గ్రామాలకు వెళ్లేవారు జాగ్రత్తగా వెళ్లాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఆయన కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ పండుగలకు, ద్విచక్ర వాహనాలలో, కార్లలో వెళ్లేవారు జాగ్రత్త వహించాలని ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగ మంచు కమ్ముకొని రోడ్లు కనిపించకుండా మృత్యుకు ముసుగులా మారిందన్నారు. ఎదురుగా ఏమి వస్తున్నాయో కనిపించని పరిస్థితులలో డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమన్నారు. మీ రాక కోసం మీవాళ్లు వేయికళ్లతో ఎదురుచూస్తూ ఉంటారన్నారు. పొగ మంచులో డ్రైవింగ్ చేయాల్సినప్పుడు ఫాగ్ లైట్లు, ఇండికేటర్లు ఆన్ చేసి ఉంచాలన్నారు. ముందర వెళ్లే వాహనాలకు 50 అడుగుల దూరంలో వెళ్లాలన్నారు. రోడ్లు ఖాళీగా ఉన్నాయని వేగంగా వెళ్లడం మానుకోవాలన్నారు. లేటుగా నైనా సురక్షతంగా గమ్యాన్ని చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి భోగి, సంక్రాంతి, కనుమ ,పండుగ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# కస్తూర్బా, ఏపీఎంఎస్ పాఠశాలల్లో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



**కనేకల్ - సూర్య వాస్తవం :** సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకుల ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయం ద్వారా నిర్వహించబడుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు), ఏపీ ఎంఎస్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ప్రకారం కనేకల్ మండలం లోని కేజీబీవీల్లో హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ పోస్టులు, అలాగే ఏపీఎంఎస్ పాఠశాలలో పార్ట్ టైం టీచర్ పోస్టులను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు.ఈ పోస్టులకు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కనేకల్ మండల విద్యా అధికారి కార్యాలయం, కనేకల్ నందు సమర్పించాలని సూచించారు.గడువు ముగిసిన అనంతరం వచ్చిన దరఖాస్తులు పరిగణనలోకి తీసుకోబోమని మండల అధికారులు హెచ్చరించారు. పూర్తి వివరాల కోసం కనేకల్ మండల విద్యా అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# “రాజా సాబు డైరెక్టర్ మారుతి ఇంటర్వ్యూ ఏమన్నారంటే

టాలీవుడ్ సంక్రాంతి పండుగ సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా ప్రేక్షకుల ఆదరణ దక్కించుకుంటోంది రెబల్ స్టార్ ప్రభాస్ “రాజా సాబు మూవీ. ఈ సినిమా రిలీజైన 4 రోజుల్లో 201 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లను వరల్డ్ వైడ్ సొంతం చేసుకుంది. ఫ్యామిలీ ఆడియెన్స్, పిల్లలు మూవీని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. వర్సటైల్ పర్ ఫార్మెన్స్‌తో ప్రభాస్ చేసిన వన్ మ్యాన్ షో, హారర్ ఫాంటసీ జానర్ లో ఒక కొత్త వరల్డ్ క్రియేట్ చేసిన డైరెక్టర్ మారుతి టేకింగ్. అన్ కాంప్రమైజ్డ్‌గా గ్లోబల్ సినిమా స్థాయిలో ప్రొడ్యూస్ చేసిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మేకింగ్ ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో “రాజా సాబు సక్సెస్ హ్యాపీనెస్‌ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూ లో షేర్ చేసుకున్నారు డైరెక్టర్ మారుతి.

“రాజా సాబు సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణ దక్కుతోంది. సంక్రాంతి హాలీడేస్ బిగిన్ కాకముందే ఈ సినిమా 200 కోట్ల రూపాయల మార్క్ టచ్ చేయడం హ్యాపీగా ఉంది. మా సినిమా ప్రేక్షకులకు నచ్చడం వల్లే బాక్సాఫీస్ వద్ద ఇంత హ్యూజ్ నెంబర్స్ క్రియేట్ చేస్తోంది. ఈ సంక్రాంతి హాలీడేస్ లో మరింతగా మా మూవీకి ప్రేక్షకాదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. సైకలాజికల్ ఎలిమెంట్స్ తో కొత్త పాయింట్ చూపించాం కాబట్టి ప్రేక్షకులకు రీచ్ కావడానికి కొంత టైమ్ పడుతుందని ముందే అనుకున్నాం. ప్రభాస్ గారు కూడా ప్రశాంతంగా ఉండు డార్లింగ్, మనం కొత్త ప్రయత్నం చేశాం. కొంత టైమ్ పడుతుంది ఆడియెన్స్ కు చేరడానికి అని చెప్పారు. రీసెంట్ గా ఓల్డ్ గెటప్ సీన్స్ యాడ్ చేశాక ఆయనకు మెసేజ్ చేశా, ఆ సీన్స్ అన్నీ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాయని చెప్పారు.

– సంక్రాంతి మూడ్ లో ఉంటారు కాబట్టి ప్రేక్షకులు అలాంటి ఒక లైటర్ వేన్ సినిమా ఎక్స్ పెక్ట్ చేసి ఉంటారు. ఈ కథలో బొమన్ ఇరానీ పాత్ర ఎంటరైనప్పటి నుంచి సైకలాజికల్ గా టర్న్ అవుతుంది. ఆ సీన్స్ వెనక మేము అనుకున్న కాన్సెప్ట్ కొందరికి సులువుగా అర్థం కాకపోయి ఉండొచ్చు. హారర్ మూవీస్ లో దెయ్యాన్ని చంపడం ఈజీ. ఎలాగైనా చంపొచ్చు. కానీ ప్రభాస్ గారి లాంటి పాన్ ఇండియా హీరోతో ఒక క్యారెక్టర్ డిజైన్ చేసి సాదా సీదా హారర్ కామెడీ చేయొద్దనే ఇలా ఫాంటసీ, సైకలాజికల్ ఎలిమెంట్స్ యాడ్ చేసి బిగ్ స్కేల్ మూవీ చేశాం. సినిమా రిలీజైన సెకండ్ డే ప్రెస్ మీట్ లో నేను మా మూవీకి ఎలాంటి రెస్పాన్స్ ఉంది, ఎవరు ఎలా అనుకుంటున్నారు అనేది క్లియర్ గా చెప్పా. ఈ సోషల్ మీడియా ట్రెండ్ లో ఎందుకు దాచడం.

– ఇప్పుడు రాజా సాబ్ మూవీని ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారు. సినిమా బాగుందంటూ వాళ్లే మెసేజ్ లు పంపుతున్నారు. మీరు ఫస్ట్ టైమ్ మూవీ చూసినప్పుడు మీకు కావాల్సిన ఎలిమెంట్స్ వెతుక్కుంటారు. కానీ సెకండ్ టైమ్ మూవీ చూస్తే ఎంత డెప్త్ గా ఆలోచించే ఈ సీన్ చేశారు అనేది అర్థమవుతుంది. రాజా సాబ్ లాంటి సినిమా చేయడం సులువు కాదు. ఒక వ్యక్తి ట్రాన్స్ లోకి వెళ్లాడు అనేది విజువల్ గా చూపించడం కష్టం. అతని సబ్ కాన్షియస్ మైండ్ ను స్క్రీన్ మీద ప్రెజెంట్ చేయాలి. ఈ మూవీలోని ఓల్డ్ గెటప్ లో రివర్స్ సీన్స్ కోసం చాలా కష్టపడ్డాం. కొన్ని సీన్స్ కోసం ప్రభాస్ గారు 15 డేస్ ఎలా చేద్దామని ఆలోచించారు. నువ్వు ఇంత గ్రేట్ సీన్ రాశావు డార్లింగ్, నేనూ నా వందశాతం ఎఫర్ట్స్ పెట్టాలి



కదా అని ఆయన అనేవారు. జోకర్ సీన్ లో ఆయన చిన్న స్మైల్ ఇస్తారు. ఆ స్మైల్ తో గ్రేట్ పర్ ఫార్మ్ చేశారు అనిపించింది.

– ప్రభాస్ గారి అభిమానులు నాకు సోదరులు. వారే ఫోన్స్ , మెసేజ్ లు చేస్తూ అభినందిస్తున్నారు. ప్రభాస్ గారిని కలర్ ఫుల్ గా సాంగ్స్, డ్యాన్స్ లతో చూపించారని, కొత్తగా ప్రెజెంట్ చేశారని అప్రిషియేట్ చేస్తున్నారు. ఇండస్ట్రీ నుంచి కూడా చాలా మంది నాకు పర్సనల్‌గా విష్ చేశారు. నాగ్ అశ్విన్ గారు, సందీప్ వంగా గారు రాజా సాబ్ కు సపోర్ట్ చేశారు.

– ఈ మొత్తం ప్రాసెస్ లో నేను స్ట్రాంగ్ గా ఉన్నాను. అందుకే సినిమా రిలీజైన రెండో రోజు మీ ముందుకు వచ్చి మాట్లాడాను. నాకు అనుకున్న టైమ్ కు సినిమా రిలీజ్ చేయాలి అనే వర్క్ లోనే టెన్షన్ పడుతూ ఉండిపోయా. అందుకే నేను రిలీజ్ కు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూస్ లో అలసిపోయినట్లు కనిపించాను. ఏ సినిమా గురించి సోషల్ మీడియాలో ట్రోల్స్ రాలేదో చెప్పండి. ప్రతి సినిమాకు వస్తుంటాయి. నలుగురు చెడుగా మాట్లాడితే నలభై మంది వెళ్లి సినిమా చూస్తున్నారు. సినిమా బాగుంది కదా అని అంటున్నారు. ప్రీమియర్ షోస్ కు అనుమతి, బుకింగ్స్ ఇలాంటివి నా పరిధిలోకి రావు. నేను సినిమాను ఇన్ టైమ్ రిలీజ్ కు రెడీ చేసే పనిలోనే మునిగిపోయాను.

– రాజా సాబ్ సినిమాకు ఇంత భారీ కలెక్షన్స్ వస్తున్నాయంటే ప్రభాస్ గారిని కొత్త జానర్ లో యాక్సెప్ట్ చేసినట్లే కదా. బీ, సీ సెంటర్స్ లో కూడా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. ఈ మూవీలో ప్రభాస్ గారి క్యారెక్టర్ ను లో ఎక్స్ పెక్టేషన్స్ లో ఉంచాలనే ఇంట్రో సీన్ నుంచి ప్రయత్నించాం. క్లైమాక్స్ లో కూడా వందమందిని పెట్టి ఫైట్ చేయించొచ్చు. అలా చేస్తే మళ్లీ రొటీన్ అని అంటారు. నేను ఒక పెద్ద స్టార్ తో కూడా సినిమా బాగా చేయగలను అని ప్రూవ్ చేసుకున్నాను. సీజీ వర్క్ విషయంలో కొన్ని నేర్చుకున్నాను. ప్రతిరోజు పండగే సినిమాను 40 రోజుల్లో రాసిన నేనౌఈ చిత్రంలో కొన్ని సీన్స్ కోసం రెండు నెలల టైమ్ తీసుకున్నా. అలా రాజా సాబ్ సినిమా నాకు మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.

– ప్రస్తుతం రాజా సాబ్ సినిమానే నా ఆలోచనల్లో ఉంది. చిరంజీవి గారితో సినిమా చేసే అవకాశం వస్తే నా లైఫ్ సర్కిల్ ఫుల్ అయినట్లు భావిస్తా. ఆయన అభిమానిని నేను. ప్రేక్షకులు మా మూవీని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. నేను కూడా ప్రశాంతంగా సంక్రాంతి సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ అందరికీ హ్యాపీ సంక్రాంతి.

## ‘ఆ ట్రెండ్‌కు నేను చాలా దూరం’ : తాప్సి



ముంబయి : ప్రస్తుతం బాలీవుడ్ పబ్లిసిటీ మారిందని, ఇతరులను కిందికి లాగడానికి పిఆర్ టీంకు డబ్బులియ్యాల్సి వస్తోందని అలాంటి ట్రెండ్‌కు తాను చాలా దూరం అని సినీనటి తాప్సి అన్నారు. బాలీవుడ్ పబ్లిసిటీ సంస్కృతిపై ఆమె స్పందిస్తూ ా. గత రెండేళ్ల కాలంలో హిందీ సినీ పరిశ్రమలో పిఆర్ ఎత్తుగడలు మరో స్థాయికి చేరాయని ఆరోపించారు. ప్రమోషన్ అంటే మన పనిని హైలైట్ చేసుకోవడం మాత్రమే కాదని, ఇతరులను కిందకి లాగేసే విధంగా మారిందని అన్నారు. మనల్ని ప్రమోట్ చేసుకోవడానికి, ఇతరులను కిందకి లాగడానికి పిఆర్ టీంకు డబ్బులు చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. అయితే ఆ ట్రెండ్‌కు తాను చాలా దూరమని తాప్సి తెలిపారు.



# హడలెత్తించిన హారీస్

## - యుపి మహిళలపై బెంగళూరు అలవోక గెలుపు

నవీముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్‌లో గత సీజన్ రన్నరప్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచింది. డివై పాటిల్ స్టేడియంలో సోమవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో బెంగళూరు జట్టు 9 వికెట్ల తేడాతో యుపి వారియర్స్ మహిళలపై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యుపి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 143పరుగులు చేయగా.. అనంతరం బెంగళూరు జట్టు 12.1 ఓవర్లలో గ్రేస్ హారిస్(85) వికెట్ మాత్రమే కోల్పోయి సునాయాసంగా గెలిచింది. బెంగళూరు ఓపెనర్లు హారిస్‌కి తోడు మంధాన(47) తొలి వికెట్‌కు 137పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. విజయానికి 7పరుగుల దూరంలో హారిస్ ఔట్ కాగా.. రీచా ఘోష్(4) మ్యాచ్‌ను ముగించింది. అంతకు ముందు బెంగళూరు బౌలర్లు కట్టడి చేశారు. డి-క్లార్క్(2/28)కి తోడు లారెన్ బెల్, అరుంధతి రెడ్డి కట్టడిగా బౌలింగ్ చేశారు. మరోవైపు శ్రేయాంక పాటిల్ 50పరుగులిచ్చినా స్టార్ బ్యాటర్లు లానింగ్, లిచ్‌ఫీల్డ్‌ను ఔట్ చేయడంతో యుపి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 143 పరుగులు చేసింది. యుపి ఓపెనర్లు మెగ్ లానింగ్(14)ను శ్రేయాంక పాటిల్, హర్లిన్ డియోల్(11)ను లారెన్ బెల్ ఔట్ చేశారు. ఆ తర్వాత స్టార్ బ్యాటర్ లిచ్‌ఫీల్డ్(20)ను శ్రేయాంక పాటిల్ త్వరగా పెవీలియన్‌కు చేర్చడంతో యుపి జట్టు భారీస్కోర్‌పై ఆశలు వదులుకుంది. ఈ దశలో ఆల్ రౌండర్లు దీప్తి శర్మ, డియాండ్రా డోటిన్ ఆదుకున్నారు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన దీప్తి శర్మ 35 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 45 పరుగులు, డోటిన్ 37బంతుల్లో 3ఫోర్లు, ఒక సిక్స్ సాయంతో 40 పరుగులు చేశారు. వీరిద్దరూ రాణించడంతో యుపి జట్టు 140 పరుగుల మార్కు దాటగలిగింది. ఆర్సీబీ బౌలర్లలో శ్రేయాంక పాటిల్, డి-క్లార్క్‌కు రెండేసి, లారెన్ బెల్ ఒక వికెట్ దక్కించు కుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గ్రేస్ హారిస్‌కు దక్కింది.



స్కోర్‌బోర్డు:

యుపి వారియర్స్ మహిళల ఇన్నింగ్స్: మెగ్ లానింగ్ (సి)రాధా యాదవ్ (బి)శ్రేయాంక పాటిల్ 14, హర్లిన్ డియోల్ (సి)మంధాన (బి)లారెన్ బెల్ 11, లిచ్‌ఫీల్డ్ (సి)మంధాన (బి)శ్రేయాంక పాటిల్ 20, నవ్‌గైర్ (సి)లిన్సే స్మిత్ (బి)డి-క్లార్క్ 5, దీప్తి శర్మ (నాటౌట్) 45, శ్వేతా సెహ్రావత్ (సి)అరుంధతి రెడ్డి (బి)డి-క్లార్క్ 0, డోటిన్ (నాటౌట్) 40, అదనం 8. (20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 143పరుగులు. వికెట్ల పతనం: 1/21, 2/39, 3/50, 4/50, 5/50 బౌలింగ్: లారెన్ బెల్ 4-0-16-1, లిన్సే స్మిత్ 4-0-30-0, శ్రేయాంక పాటిల్ 4-0-50-2, అరుంధతి 4-0-18-0, డి-క్లార్క్ 4-0-28-2.

బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: గ్రేస్ హారిస్ (సి)లానింగ్ (బి)శిఖా పాండే 85, మంధాన (నాటౌట్) 47, రీచా ఘోష్ (నాటౌట్) 4, అదనం 9. (12.1 ఓవర్లలో వికెట్ నష్టానికి) 145పరుగులు. వికెట్ల పతనం: 1/137 బౌలింగ్: దీప్తి 3.1-0-25-0, క్రాంతి 2-0-18-0, శిఖా పాండే 3-0-28-1, డోటిన్ 1-0-32-0, ఎక్లేస్టోన్ 2-0-20-0.

## సెమీస్‌కు కర్ణాటక, సౌరాష్ట్ర

### - విజయ్ హజారే వన్డే టోర్నీ




బెంగళూరు: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ సెమీఫైనల్లోకి కర్ణాటక, సౌరాష్ట్ర జట్లు ప్రవేశించాయి. సోమవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సౌరాష్ట్ర జట్టు ఉత్తరప్రదేశ్‌పై, కర్ణాటక జట్టు ముంబయిపై విజయం సాధించాయి. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఉత్తరప్రదేశ్ జట్టు 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 310 పరుగులు చేయగా.. ఛేదనలో భాగంగా సౌరాష్ట్ర 40.1ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 238పరుగులు చేసిన అనంతరం వర్షం కారణంగా మ్యాచ్ అర్థాంతరంగా నిలిచింది. కెప్టెన్ హార్విక్ దేశాయ్(100నాటౌట్) సెంచరీకి తోడు ప్రేరక్ మన్కడ్(67) బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో ‘విజేడి మెథడ్’పై సౌరాష్ట్ర జట్టు 221 పరుగులు మాత్రమే చేయాల్సి ఉండగా.. అప్పటికే 238 పరుగులు చేయడంతో ఆ జట్టు 17పరుగుల తేడాతో గెలిచినట్లు అంపైర్లు ప్రకటించారు. ఇక రెండో క్వార్టర్స్ కూడా వర్షం కారణంగా నిలిచింది. ఆ మ్యాచ్‌లో కర్ణాటక 55పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ముంబయి జట్టు 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 254పరుగులు చేయగా.. అనంతరం కర్ణాటక జట్టు వర్షం కారణంగా మ్యాచ్ నిలిచే సమయానికి 33ఓవర్లలో వికెట్ నష్టానికి 187 పరుగులు చేసింది. ఆ సమయానికి దేవదత్ పడిక్కల్(81), కరణ్ నాయక్(74) క్రీజ్‌లో ఉన్నారు. దీంతో విజేడి మెథడ్ ప్రకారం కర్ణాటక 132 పరుగులు మాత్రమే చేయాల్సి ఉంది. నేడు ఢిల్లీ-విదర్భ, పంజాబ్-మధ్యప్రదేశ్ జట్ల మధ్య క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

# రాజ్యసభ సీటు రేసు చర్చ



**విజయవాడ – సూర్య వాస్తవం**

కూటమిలో రాజ్యసభ సీటు రేసు చర్చకు దారితీస్తోంది. మరో నాలుగు నెలల్లో ఏపీలో నాలుగు రాజ్యసభ సీట్లు ఖాళీ కానున్నాయి. ఆ నాలుగు సీట్ల కోసం అటు టీడీపీ, ఇటు జనసేన, మరోవైపు బీజేపీలో ఎవరి ఎక్స్‌పెక్టేషన్స్ వాళ్లకు ఉన్నాయ్. టీడీపీలో అయితే పైరవీల పర్వం నెక్ట్స్ లెవల్‌లో నడుస్తోందట. ఈ ఏడాది మే–జూన్ మధ్య జరిగే రాజ్యసభ సభ్యుల ఎన్నికలపై అప్పుడే లాబీయింగ్ జోరందుకుందట. ఖాళీ అయ్యే నాలుగు సీట్లను టీడీపీ, కూటమి పార్టీలే గెలుచుకునే అవకాశం ఉంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీ కాలం 2026 జూన్ 21తో పూర్తి కానుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున రాజ్యసభకు ఎన్నికైన సానా సతీష్ పదవీకాలం కూడా జూన్‌లోనే ముగుస్తుంది. వీళ్ల స్థానంలో నలుగురు నేతలు ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నిక కానున్నారు.అయితే మూడు పార్టీలు..నాలుగు సీట్లను ఎలా పంచుకుంటాయనేదే ఆసక్తికరంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సార్లు రాజ్యసభకు ఉప ఎన్నికలు జరిగాయి. తొలుత మూడు స్థానాలకు, ఆ తర్వాత ఒక స్థానానికి ఎన్నిక జరిగితే టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు తీసుకున్నాయి. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేనకు ఇప్పటివరకు రాజ్యసభలో అడుగుపెట్టే అవకాశం దక్కలేదు. ఈ పరిస్థితుల్లో త్వరలో ఖాళీ కానున్న రాజ్యసభ ఎన్నికల్లో జనసేనకు ఓ సీటు కేటాయిస్తారని అంటున్నారు. జనసేనకు కేటాయించే రాజ్యసభ సీటులో లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మెగాస్టార్ చిరంజీవి పేరు కూడా పరిశీలనలో ఉందని..తన అన్నయ్యను పెద్దలకు సభకు పంపితే ఎలా ఉంటుందనేదానిపై పార్టీ ముఖ్యనేతలతో పవన్ చర్చలు జరుపుతున్నట్లు ఇన్‌సైడ్ టాక్.నాలుగింట్లో ఒకటి జనసేనకు పోతే మిగిలేది మూడు సీట్లు. త్వరలో రిటైర్ అయ్యే నలుగురు రాజ్యసభ సభ్యుల్లో ఒకరైన రిలయన్స్ సంస్థలకు చెందిన పరిమళ్ నత్వానీని మళ్లీ రాజ్యసభకు పంపాలని బీజేపీ ఆలోచనగా చెబుతున్నారు. సేమ్‌టైమ్ బీజేపీ ఇంకో సీటును కూడా కోరే అవకాశం ఉందన్న గుసగుసలు మొదలయ్యాయి. అదే గనుక జరిగితే..బీజేపీకి రెండు సీట్లు ఇస్తే టీడీపీకి దక్కేది ఒక్కటే సీటు. ఆ సీటులో కూడా గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఉపఎన్నికలో టీడీపీ తరఫున ఎన్నికైన సానా సతీష్‌కే మళ్లీ రెన్యూవల్ చేస్తారని టాక్ వినిపిస్తోంది. దీంతో టీడీపీకి కొత్తగా ఒక్క రాజ్యసభ సీటు కూడా వచ్చే అవకాశం లేదన్న చర్చ జరుగుతోంది. టీడీపీలో చాలా మంది సీనియర్లు, గత ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన లీడర్లు రాజ్యసభ రేసులో వెయిటింగ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండిపోయిన గల్లా జయదేవ్, పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ, జవహర్‌తో పాటు సీనియర్ నేత వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, కంభంపాటి రామ్మోహన్‌రావు, టీడీ జనార్దన్, కనకమేడల రవీంద్రకుమార్, రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి..రాజ్యసభ బెర్తును ఆశిస్తున్న వారిలో ఉన్నారు.పెద్దల సభకు వెళ్లాలని ఆశపడుతున్న నేతలంతా టీడీపీకి, చంద్రబాబుకు సన్నిహితులు. పార్టీకి ఏదో విధంగా ఉపయోగపడిన వారే. కమ్మ, ఎస్సీ, బీసీ, రెడ్డి వర్గాల నుంచి ఆరేడుమంది రాజ్యసభ సీటు ఆశిస్తుండగా..తమకు దక్కే సీట్లపైనే టీడీపీ అధిష్టానం డైలమాలో ఉందట. ఎలాగైనా రెండు సీట్లు తీసుకుని ఒకటి సానా సతీష్‌కు రెన్యూవల్ చేయడంతో పాటు మరొక సీటు ఆశావహుల్లో ఎవరికో ఒకరికి ఇచ్చి మిగతా వారిని మండలి రేసులో పెట్టే ప్లాన్ చేస్తున్నారట చంద్రబాబు.

# మున్సిపోల్స్‌కు గులాబీ దళం సన్నద్ధం

**హైదరాబాద్– సూర్య వాస్తవం**

మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలను గులాబీ బాస్ కేసీఆర్ ప్రస్తావించడంతో.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సీరియస్‌గా తీసుకుంటున్నా రట. మున్సి పాలిటీ ఎన్నికల్లో మెజార్టీ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేలా పక్కా ప్లాన్‌తో ముందుకు వెళ్తున్నారట.వచ్చే నెలలో మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయ్. పదవీకాలం ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్లలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. అయితే ఈ మధ్యే జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సర్పంచులను గెలుచుకున్నా..4 వేలకు పైగా స్థానాలను గెలిచి బలమైన పోటీ ఇచ్చామని ప్రతిపక్ష బీఆర్ఎస్ చెబుతూ వస్తోంది.అయినా పంచాయతీ ఎన్నికల ఫలితాలపై గులాబీ బాస్ కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేయలేదని పార్టీ వర్గాలు చెప్తున్నాయ్. కాంగ్రెస్ పార్టీ కంటే ఎక్కువ సర్పంచ్ స్థానాలను గెలిచి ఉండాల్సిందని పార్టీ నేతలతో జరిగిన అంతర్గత సమావేశాల్లో కేసీఆర్ అభిప్రాయపడినట్లు తెలంగాణ భవన్ వర్గాల టాక్. పంచాయితీ ఎన్నికలు కనుక పార్టీ గుర్తుపై జరిగి ఉంటే..బీఆర్ఎస్ సత్తా ఏంటో కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసేదని కేసీఆర్ అన్నారట.గుర్తు లేకుండా జరిగిన ఎన్నికల్లోనే ప్రజలు అధికార పార్టీకి బుద్ధి చెప్పారని కేసీఆర్ ఇంటర్నల్ మీటింగ్‌లో కామెంట్ చేశారట. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగి ఉంటే ఫలితాలు మరోలా ఉండేదని ఓ రకంగా ఛాలెంజ్ చేసిన కేసీఆర్..ఇప్పుడు పార్టీ గుర్తులతో జరుగబోతున్న మున్సిపల్ ఎన్నికలపై స్పెషల్ కాన్సన్‌ట్రేషన్ పెట్టారట.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మించి కాకపోయినా ఆ పార్టీతో సరిసమానంగానైనా స్థానాలను గెలవాలన్న పట్టుదలతో ముందుకు వెళ్తోందట బీఆర్ఎస్. కేటీఆర్ మున్సిపల్ ఎన్నికలపై సీరియస్‌గా దృష్టి పెట్టారట. అందుకే ఉమ్మడి జిల్లాల వారిగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ నేతలకు మున్సిపల్ ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తున్నారట.మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ వచ్చాక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా పార్టీ ముఖ్య నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ గుర్తులతో ఎన్నికలు జరిగితే సత్తా చాటేవాళ్లమన్న తమ అధినేత నమ్మకాన్ని నిలబెట్టేలా మున్సిపల్ ఎన్నికల్లో గౌరవప్రదమైన స్థానాలను గెలుచుకునేలా కేటీఆర్ గ్రౌండ్ వర్క్ స్టార్ట్ చేశారట.రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై తెలంగాణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఆగ్రహంగా ఉన్నారని బీఆర్ఎస్ భావిస్తోందట. మరి మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ వర్సెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పోటీలో ఎవరిది పైచేయి అవుతుందో.? కారు పార్టీ ఎక్స్‌పెక్టేషన్స్‌ను రీచ్ అవుతుందో లేదో చూడాలి మరి.

# భారతి సిమెంట్స్ పై గురి

**ఒంగోలు– సూర్య వాస్తవం**




ఏదైనా చెబితే హేతుబద్ధత ఉండాలి. అబద్ధం చెప్పినా నమ్మినట్టు ఉండాలి. కానీ ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డి తరచూ ఫెయిల్ అవుతున్నారు. ఇటీవల మీడియా ముందుకు వచ్చి మళ్లీ అమరావతి పై లేనిపోని మాటలు మాట్లాడారు. ఇప్పుడిప్పుడే జగన్ విషయాన్నీ మరిచిపోతున్న అమరావతి రైతులను మళ్లీ కెలికారు. నది గర్భంలో అమరావతిని కడుతున్నారు అంటూ నిందలేశారు. అయితే రెండో విడత భూసేకరణకు దిగుతున్న ప్రభుత్వంపై అమరావతి రైతులు అసంతృప్తితో ఉన్నారు. జగన్ ఆ మాటలు అనేసరికి వారంతా తమ అసంతృప్తి తగ్గించుకున్నారు. తమ శాశ్వత శత్రువు జగన్మోహన్ రెడ్డి అని బలంగా నమ్మడం ప్రారంభించారు. డామిట్ కథ అడ్డం తిరిగింది అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి ఎంట్రీ ఇచ్చారు. జగన్ మాటలను వక్రీకరించారని సంజాయిషి ఇవ్వడం ప్రారంభించారు. అమరావతి తో వదల్లేదు జగన్. ఏపీ నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్నాయని కూడా వ్యాఖ్యానించారు. అందులో భారతి సిమెంట్స్ గురించి ప్రస్తావించారు ఇప్పుడు అందరూ ఆశ్చర్యపోతున్నారు.జగన్ అధికారంలో ఉన్నప్పుడు చాలా కంపెనీలు పెట్టుబడుల పేరుతో ఏపీలో ఆస్తులు ఆక్రమించుకుంటాయి. జగన్ అధికారంలో లేకపోతే వాటి దగ్గర పెట్టుబడులకు డబ్బులు ఉండవు. అయితే పారిపోయిన పరిశ్రమల జాబితాలో జగన్మోహన్ రెడ్డి భారతి సిమెంట్స్ ను చేర్చడం చాలామంది ఆశ్చర్యానికి కారణం అయింది. ప్రభుత్వం వేధిస్తున్నందున తమ సంస్థను కూడా తరలిస్తామని జగన్ చెబుతున్నారు. అయితే ప్రభుత్వం అక్రమంగా ఆయన కేటాయింపు చేసుకున్న భూముల లీజు విషయంలో నోటీసులు మాత్రమే ఇచ్చింది. దానిని వేధింపులుగా భావిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జగన్ అధికారంలో ఉన్నప్పుడే తన కుటుంబ సంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా వేల కోట్ల రూపాయల విలువైన గనులను కట్టబెట్టారు. భారతి సిమెంట్స్ కు కేటాయించిన లీజుల్లో నిబంధనలను ఉల్లంఘించారని తేలడంతో.. కూటమి ప్రభుత్వం ఆ లీజులను రద్దు చేసేందుకు సిద్ధపడింది. దానిని పరిశ్రమలను తరిమివేయడం అంటారా?అసలు భారతి సిమెంట్స్ ఏర్పాటు అక్రమమని ఆరోపణలు ఉన్నాయి.. భారతి సిమెంట్స్ అసలు పేరు అది కాదు. రఘురాం సిమెంట్స్. 2004లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత.. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఆ కంపెనీని కొనుగోలు చేశారు. రఘురాం సిమెంట్స్ కంపెనీకి సున్నపురాయి లీజులు ఉన్నాయి. భారతి సిమెంట్స్ గా మారిన తర్వాత ఆ లీజులను ఆ కంపెనీ వాడుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో గనుల విషయంలో కేంద్రం స్పష్టమైన పాలసీని తీసుకొచ్చింది. ఓ కంపెనీ పేరుతో లీజులు తీసుకొని.. మరో కంపెనీ టేక్ ఓవర్ చేస్తే లీజులు చెల్లవు అని స్పష్టం చేసింది. 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వం రఘురాం సిమెంట్స్కు ఇచ్చిన ప్రాథమిక అనుమతిని కూడా రద్దు చేసింది.2019లో ఏపీలో అధికారం మారిన తర్వాత సీన్ చేంజ్ అయింది. కొన్ని రకాల న్యాయపరమైన అంశాలను తెరపైకి తెస్తూ లీజులను పునరుద్ధరించుకున్నారు. అయితే హైకోర్టు ఈ విషయంలో కొన్ని రకాల సూచనలు చేసిన పట్టించుకోలేదు. సరిగ్గా 2024 ఎన్నికలకు ముందు లీజులను పునరుద్ధరిస్తూ జీవోలు జారీచేశారు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు వెళ్ళింది. విచారణ చేయాలని రాష్ట్రానికి కేంద్రం లేఖ రాసింది. దీంతో అసలు విషయం బయటపడింది. రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో పరిశ్రమలను తరిమేస్తున్నారన్న ప్రచారం మొదలుపెట్టారు జగన్.

# జాతీయస్థాయిలో వైసీపీకి తగ్గిన బలం!

**గుంటూరు – సూర్య వాస్తవం**



జాతీయ స్థాయిలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభావం తగ్గుతోంది. మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరాజయం ఎదురైంది. కేవలం నలుగురు ఎంపీలు మాత్రమే గెలిచారు ఆ పార్టీ నుంచి. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 11 చోట్ల మాత్రమే ఆ పార్టీ గెలిచింది. అయితే రాష్ట్రంలో శాసనమండలిలో, కేంద్రంలో రాజ్యసభలో ఆ పార్టీకి బలం ఉండేది. ఏపీలో అధికార పార్టీ కంటే ఎక్కువగా ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం ఎక్కువ. 2024 ఎన్నికల ఫలితాలు వచ్చేసరికి ఏపీ శాసనమండలిలో ఆ పార్టీ బలం 38. రాజ్యసభలో 11 మంది ఎంపీలు ఉండేవారు. అయితే రాజ్యసభలో టిడిపికి కనీస ప్రాతినిధ్యం లేకపోయేది. మండలిలో సైతం ఓ పదిమంది ఎమ్మెల్సీలు మాత్రమే ఉండేవారు. అయితే ఇప్పుడు ఆ రెండు చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం తగ్గిపోవడం విశేషంశాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 38 మంది ఎమ్మెల్సీలు ఉండేవారు. అయితే క్రమేపి ఆ సంఖ్య తగ్గుతోంది. ఓ ఆరుగురు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. కూటమి పార్టీలో చేరారు. అయితే మండలి చైర్మన్ గా ఉన్న మోసేన్ రాజు వారి రాజీనామాలను ఆమోదించలేదు. పెండింగ్ లో పెట్టారు. లేకుంటే ఓ పదిమంది ఎమ్మెల్యేల సంఖ్య తగ్గేది. కూటమి పార్టీల ప్రాతినిధ్యం పెరిగేది. ఉపాధ్యాయులతో పాటు స్థానిక సంస్థల కు సంబంధించి ఎమ్మెల్సీలతో సమాన బలం వచ్చేది. అదే జరిగితే మండలి చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి పదవి నుంచి దించేసేది టిడిపి. అందుకే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంకా బలం చాటుతోంది. మరోవైపు రాజ్యసభలో సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం నాలుగుకు పడిపోనుంది. 2024 ఎన్నికల ఫలితాలు నాటికి రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం 11. కానీ ఆ పార్టీ నుంచి మోపిదేవి వెంకటరమణ, బీదా మస్తాన్రావు, ఆర్ కృష్ణయ్య బయటకు వచ్చేసారు. రాజ్యసభ పదవులకు రాజీనామా చేశారు. దీంతో వైసిపి బలం 8 కి పడిపోయింది. మరోవైపు విజయ సాయి రెడ్డి సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఆ పార్టీ ద్వారా వచ్చిన రాజ్యసభ పదవిని వదులుకున్నారు. దీంతో వారి బలం ఏడుపు పడిపోయింది. మరోవైపు ఈ జూన్ నాటికి వైసీపీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వాని పదవీ విరమణ చేస్తారు. వారితో పాటు టిడిపికి చెందిన సానా సతీష్ సైతం పదవీ విరమణ చేస్తారు. అయితే వైసీపీకి ఎప్పటి వరకు ఉన్న ఏడుగురు ఎంపీలు.. నలుగురు గా మిగలనన్నారు. దీంతో ఆ పార్టీ బలం పూర్తిగా తగ్గిపోయినట్టు అవుతుంది. రాష్ట్రంలో ఎమ్మెల్సీల తో పాటు కేంద్రంలో రాజ్యసభ సభ్యులు తగ్గడం మాత్రం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా లోటు.

# చివరి దశకు కల్తీ నెయ్యి కేసు

**తిరుమల– సూర్య వాస్తవం**



తిరుమల లడ్డూ వివాదానికి సంబంధించిన కేసు విచారణ తుది దశకు చేరుకుంది. సిబిఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. గత కొన్ని నెలలుగా తిరుపతిని కేంద్రంగా చేసుకొని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ కొనసాగుతోంది. దీనిని సిబిఐ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేసు విచారణ ఒక కొలిక్కి వచ్చింది. ఈ కేసులో ప్రధాన నిందితుడికి కోర్టు బెయిల్ నిరాకరించడం.. తుది దశకు చేరుకున్నట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం సంకేతాలు పంపించింది. అయితే ఈ కేసు విచారణలో భాగంగా సంచలనాలు నమోదయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిరుమల లడ్డు తయారీలో వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే జంతు కొవ్వుకు సంబంధించిన అంశం బయటకు రాలేదు కానీ.. నెయ్యి మాత్రం కల్తీ అయిందని స్పష్టమైన ఆధారాలు దొరికాయి. అయితే ఈ కేసు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీగా డ్యామేజ్ చేసింది.వైసీపీ హయాంలో టీటీడీ ప్రతిష్టకు మంటగలిపే చాలా రకాల చర్యలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. అన్యమత ప్రచారం తో పాటు టీటీడీలో చాలా రకాల అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి. ఇటువంటి నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు వైసీపీ హయాంలో జరిగిన వ్యవహారం పై మాట్లాడారు. తిరుమల లడ్డు తయారీకి సంబంధించిన నెయ్యిలో జంతు కొవ్వు వాడారని ఆరోపణలు చేశారు. అప్పట్లో ప్రకంపనలకు దారితీసాయి ఆ వ్యాఖ్యలు. అయితే ఈ ఆరోపణలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయింది. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. కానీ సిబిఐ నేతృత్వంలోని దర్యాప్తు కావాలని వైసిపి కోరింది. దీంతో కోర్టు సిబిఐ నేతృత్వంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. గత కొన్ని నెలలుగా సిట్ విచారణ చేపడు తోంది. అయితే ఇది తుది దశకు విచారణ వచ్చినట్లు తెలుస్తోంది.

అప్పట్లో టిటిడిలో పనిచేసిన ఓ అధికారి నెయ్యి సరఫరా చేసిన సంస్థల నుంచి భారీగా వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో తేలినట్లు సమాచారం. అయితే దాదాపు 80 లక్షల రూపాయలకు పైగా లావాదేవీలకు సంబంధించి ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అప్పన్న అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. తెర వెనుక పెద్ద వ్యక్తుల ప్రమేయాన్ని కూడా గుర్తించినట్లు సమాచారం. మరోవైపు సిబిఐ ఉన్నతాధికారులు ఢిల్లీ నుంచి తరచూ వస్తున్నారు. ఇంకోవైపు కోర్టు ప్రధాన నిందితుడికి సంబంధించి బెయిల్ తిరస్కరించింది. ఇటువంటి పరిస్థితుల్లో కేసు విచారణ తుది దశకు చేరినట్లు స్పష్టమవుతోంది. అయితే ఈ కేసులో సంచలనాలు నమోదయ్యే ఛాన్స్ ఉందని అధికార వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.


PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )